

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో మళ్లీ జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పి విక్రాంత్ పాటిల్‌తో కలిసి జిల్లా రోడ్‌సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... బ్లాక్ స్పాట్స్‌లో బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్‌బోర్డులు, ఇల్యూమినేషన్ లైట్లు ఏర్పాటు చేయాలని గత సమావేశంలో చెప్పామని గుర్తు చేశారు. నేషనల్ హైవే అనంతపురం స్ట్రెచ్‌లో పనులు ఆలస్యమవుతున్నాయని, వెల్దుర్తి వరకు సైన్ బోర్డులు, లైట్లు ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ అనంతపురం పీడీని ఆదేశించారు. మీడియన్స్ నిర్వహణసరిగాలేదని, మొక్కలు కట్‌చేయాలని సూచించారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి రోడ్లలో బ్లైండ్ కర్వ్‌ల్లో బుష్ క్లియరెన్స్, ఎండిపోయిన చెట్లు తొలగించాలని ఇఎస్ఇలకు ఆదేశాలు జారీ చేశారు. ఎల్లమ్మ దేవాలయం అప్రోచ్ రోడ్డు, బిటి రోడ్డు పనులు పూర్తి చేయాలని, రాళ్లదొడ్డి వద్ద విస్తరణ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌ఎచ్ 340 సి నందికొట్కూరు రోడ్డు పనులు నెల రోజుల్లో, కిడ్స్ వరల్డ్ నుంచి కలెక్టరేట్ వరకు విస్తరణ ఫిబ్రవరి చివరిలో పూర్తి చేయాలని ఆర్‌డిఒ ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. కెపాసిటీ మించి ప్రయాణికులు ఎక్కించుకోవడంపై డ్రైవర్లకు కౌన్సిలింగ్, కఠిన చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారులకు ఆదేశించారు. ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ల అభివృద్ధి పనులు జనవరి చివరి, 12 నాటికి పూర్తి చేయాలన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో పెండింగ్ నష్టపరిహారాలు త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఎస్‌పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ స్టేట్, నేషనల్ హైవేల అప్రోచ్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్అండ్‌బి ఎస్ఇ మహేశ్వరరెడ్డి, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్‌టిఒ భరత్, ఎన్‌హెచ్ కడప పీడీ అశోక్‌కుమార్, ఎపిఎస్ఆర్‌టిసి ఆర్ఎం శ్రీనివాసులు, ఎన్‌హెచ్ కర్నూలు–అనంతపురం పీడీలు తరుణ్‌కుమార్, సునీత, పిఆర్ ఎస్ఇ వేణుగోపాల్ పాల్గొన్నారు.

గంజాయి సాగు చేస్తే చట్టపరమైన చర్యలుయ

జిల్లాలో గంజాయి సాగు చేసినా, మత్తు పదార్థాలతో పట్టుబడినా చట్టపరమైన శిక్షలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్పి విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. గంజాయితో పట్టుబడితే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష అని ఎస్పి తెలిపారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మాదకద్రవ్య నియంత్రణకు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయాల్లోని వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్లు గట్టి నిఘా పెట్టాలి. రైతు సేవా కేంద్రాల్లో గంజాయి సాగు నేరమని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మిని ఆదేశించారు. పత్తికొండ, నందవరం, ఎమ్మిగనూరు, చిప్పగిరి మండలాల్లో గంజాయి సాగు నిర్మూలన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్ సూపరిన్‌టెండెంట్ సుధీర్ బాబు, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి, ఆర్‌టిసి ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిఎంహెఒ భాస్కర్, సిఇఒ సెట్కూరు వేణుగోపాల్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధిక, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబీహ పర్వీన్, డిఇఒ సుధాకర్, లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను, మెప్మా పీడీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రీస్తు జన్మదినమే క్రిస్మస్...

- ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన చర్చిలు
- నేడు క్రిస్మస్ పర్వదినం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

క్రీస్తు బోధనలు చెడు మార్గంలో ఉన్న వారిని సన్మార్గులను చేశాయి. నిన్ను వలే నీ పొరుగు వానిని ప్రేమించాలని ఆయన చెప్పిన మాటలు హృదయాలను కరిగించాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్‌గా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. క్రిస్మస్ అనే పదానికి అర్థం క్రీస్తును ఆరాధించడం అని. క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలకు జిల్లా వ్యాప్తంగా చర్చిలు ముస్తాబయ్యాయి...

ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్‌మస్. క్రిస్‌మస్ క్రైస్తవులకు అతిపెద్ద పండుగ. నిన్ను వలే నీ పొరుగువానిని ప్రేమించాలి అని చెప్పిన ప్రేమామయుడైన యేసుక్రీస్తు రెండు వేల సంవత్సరాల క్రితం జన్మించినట్లు చెబుతారు. ఏసు క్రీస్తు యుక్త వయస్సులో తన బాధ్యతగా తల్లిదండ్రుల పోషణకై తండ్రితో పాటు పనుల భారం పంచుకున్నాడు. తన బోధనలు ద్వారా ఎందరినో ప్రభావితం చేశారు. క్రిస్‌మస్ పండుగకు ఒక నెల ముందు సెమీ క్రిస్‌మస్ అనే కార్యక్రమంతో సంబరాలు మొదలయ్యాయి. డిసెంబర్ రెండో వారం నుంచి ఈ సంబరాలు జోరందుకున్నాయి. క్రీస్తు బెత్లెహేములో జన్మిస్తాడని, ఆయన జనన వృత్తాంతం శాస్త్రాల ద్వారా తెలుసుకొని నక్షత్రం దారి చూపగా తూర్పు దేశపు జ్ఞానులు క్రీస్తును దర్శించుకున్న సందర్భానికి గుర్తుగా క్రైస్తవులు వారి వారి ఇండ్లపైన, ప్రార్థనా మందిరాల పైన నక్షత్రాలను ఏర్పాటు చేసుకుంటారు. అజ్ఞానమనే అంధకారంలో నుంచి వెలుగులోనికి నడవాలనే దానికి గుర్తుగా "క్యాండిల్ లైటింగ్ సర్వీస్" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో క్రొవ్వొత్తులు వెలిగించి ఆరాధన చేస్తూ ప్రత్యేక గీతాలు ఆలపిస్తారు. కార్యక్రమం అనంతరం క్రిస్‌మస్ కేకులు, మిఠాయిలు పంచి నిన్ను వలే నీ పొరుగు వానిని ప్రేమించాలి అని యేసుక్రీస్తు చెప్పిన మాటలను అక్షరాలా పాటిస్తారు. రాజకీయ నాయకులైతే ఏ చిన్న ఫంక్షన్ జరిగినా హాజరై క్రైస్తవులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు. క్రిస్‌మస్ రోజు క్రైస్తవులంతా ఉదయాన్నే ప్రార్థనా మందిరాలకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసుకున్న తర్వాత ఇరుగు పొరుగు వారికి క్రీస్తు ప్రేమను ప్రకటించడం పరిపాటి. కేవలం సంబరాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా ఇరుగు పొరుగు వారికి క్రిస్‌మస్ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ క్రీస్తు ప్రేమను పంచుతూ క్రైస్తవులు ఈ పండుగను జరుపుకుంటారు. క్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకుంటూ క్రిస్‌మస్ రోజు జరిపే ప్రత్యేక ఆరాధనలో పాస్టర్‌లు క్రీస్తు బోధనల సారాంశాన్ని వివరిస్తారు. మొత్తానికి ప్రేమను గూర్చి, పరలోక రాజ్యాన్ని గురించి ప్రకటించిన క్రీస్తుకు ప్రత్యేక ఆరాధన చేయడమే క్రిస్‌మస్ అనే సందేశాన్ని క్రైస్తవుల భక్తిశ్రద్ధలు వివరిస్తాయి.

ప్రత్యేక వంటకాలు : సంవత్సరానికి ఒకసారి చేసుకునే ప్రధాన పండుగ కాబట్టి ప్రత్యేక వంటలు చేసుకొని ఇరుగు పొరుగు వారిని విందుకు పిలిచి తమ ప్రేమను పంచుకుంటారు. వారం ముందు నుంచే ఇండ్లకు రంగులు వేసి అందంగా తీర్చి దిద్దుకున్నారు. క్రిస్‌మస్ సంబరాన్ని తెలుపుతూ ఇండ్లపైన నక్షత్రాలను ఏర్పాటు చేసుకున్నారు. మొబైల్ ఫోన్‌లలో వివిధ యాప్‌లతో ఆహ్వాన పత్రికలు అందంగా రూపొందించి, స్టేటస్‌లలో పెట్టుకొని సందడి చేస్తున్నారు.

మిరుమిట్లు గొలిపే కాంతులతో ప్రార్థనా మందిరాలు

నగరంలోని పలు ప్రధాన చర్చిలు విద్యుద్దీప కాంతులతో మిల మిలా మెరిసి పోతున్నాయి. తగరపు కాగితాలు తళుకు తళుకు మంటూ కాంతులీను తున్నాయి. కొన్ని చోట్ల యేసుక్రీస్తు పుట్టుకను చిత్రాల ద్వారా ప్రదర్శిస్తుండగా, కొన్ని చోట్ల పెద్ద పెద్ద నక్షత్రాలను ఏర్పాటు చేసి వాటికి లైటింగ్ కూడా ఏర్పాటు చేయడంతో నగరమంతా రాత్రిళ్లు ధగ ధగా మెరిసి పోతోంది.

క్రీస్తు మార్గం నీతి మార్గం

- డాక్టర్ ఆర్.ప్రశాంతి శ్యామ్

ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చింది పాపులను రక్షించి పరలోక రాజ్యానికి వారసులు చేయడానికే. ఆయన మార్గం నీతివంతమైనది. ఆయన చూపిన ప్రేమ వెల కట్టలేనిది. క్రిస్‌మస్ సందర్భంగా క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు శుభాకాంక్షలు.

మానవతా విలువలు కలిగిన పండుగ

- డాక్టర్ బివి స్వరూప్ సిన్హా

కుల, మత, ప్రాంతీయ, రాజకీయ వైషమ్యాలు లేని మానవతా విలువలను కలిగిన పండుగ క్రిస్‌మస్. తమకున్నంతలో పేదలకు వస్త్రాలను, తిను బండారాలను దానం చేయడంలోనే క్రిస్‌మస్ ఆనందం దాగి ఉంది. ప్రేమను మాదిరిగా చూపిన క్రీస్తు జీవితం సర్వ మానవాళికి మార్గదర్శకం.

'ఎన్ఆర్ఇజిఎస్'ను కొనసాగించాలి

-విబిజిబిరామ్‌జి పేరును రద్దుచేయాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్షం, ప్రజాసంఘాల తీర్మానం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్పు చేస్తూ పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తీసుకొని విబిజిరామ్‌జి స్కీమ్ గా మార్పును వ్యతిరేకిస్తూ బుధవారం కార్మిక కర్షక భవన్‌లో ఎన్ఆర్ఇజిఎస్ కొనసాగించాలని కోరుతూ రాజకీయ, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకష్ణ అధ్యక్షతన నిర్వహించారు. 'అసెంబ్లీలో ఉపాధి హామీ చట్టం గురించి చర్చించే విధంగా రాష్ట్రంపై ఒత్తిడి తీసుకురావాలి. కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి. ఈనెల 27న జిల్లా కలెక్టరుకు వినతి పత్రం ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇ. రాజు, రజక సంఘం నాయకులు శేషాద్రి, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.'

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

జనవరి 20న చలో రాజ్‌భవన్

- ఎపి వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ

కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 20న చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. కూలీలకు హక్కుగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలి. గ్రామీణ పేదలకు వరంగా ఉన్న ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేంద్రం 90 శాతం, రాష్ట్ర10 శాతం వాటాతో లక్ష1.15 వేల కోట్లు బడ్జెట్ కేటాయించేది. గతంలో గ్రామ పంచాయతీ తీర్మానం చేసుకొని ఉపాధి పనులు చేసుకునే వారు. జిల్లా నుంచి ప్రతేడాది ఐదు నుండి పది లక్షల ప్రజలు వలసలు పోతున్నారు. గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టే చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడితే మన రాష్ట్ర ఉన్నతాధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులు 25 మంది పోటీ పడి ఆమోదం చేయడం దుర్మార్గం.

సగటు మనిషి జీవించే హక్కు లేకుండా చేస్తుంది

- ఎస్.మునెప్ప, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి

సగటు మనిషి జీవించే హక్కు కూడా లేకుండా చేస్తూ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చే స్తుంది. వలసలు ఆపడానికి, తీసుకొచ్చిన ఉపాధి హామీచట్టల పేరు మార్చేసి సామాజిక బాధ్యతనుండి తప్పుకోవాలని చూస్తుంది. 200 రోజులు పలి కల్పించి రూ.600 కూలి చేసి పట్టణ ప్రాంతాలకు కూడా వర్తింపచేసేలా చూడాలి. దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని త్యాగం చేసి ఏ పదవులు ఆశించక గుర్తింపు పొందిన జాతిపిత పేరును తీసివేయాలని అనుకోవడం బాధాకరం. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎఐటియుసి పోరాటాలకు సిద్ధం అవుతుంది.

పేదలను నిరుపేదల చేయడమే

- ఎస్‌యుసిఐ జిల్లా నాయకులు నాగన్న

కేంద్ర ప్రభుత్వం పేదలను ఇంకా నిరు పేదలుగా చేసే చట్టాలను చేస్తుంది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలను నిరుద్యోగులను, కూడా పోరాటాల్లోకి తీసుకు రావాలి. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలి.

రాజకీయపరంగా చైతన్యం చేయాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు

ఉపాధి హామీచట్టం పేరు మార్చేసి బిజెపి ప్రభుత్వం చట్టాలకు తూట్లు పొడుస్తుంది. ఈచట్టం కింద ఇంటి నిర్మాణానికి రూ20,000 ఇచ్చేది. కేంద్రమే వంద శాతం నిధులు ఇచ్చి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలి. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునే విధంగా కృషి చేయాలి.

పేదలకు అండగా ఉండాలి

- ఎపిరైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ చట్టాన్ని నీరుగాడ్చేందుకు పేరును మార్చడం, అందులో 60:40 నిష్పత్తి ప్రకారం చట్టాన్ని మార్చడం తమ బాధ్యత నుండి తప్పుకోవడమే అవుతుంది. శీతాకాల సమావేశాల్లో ఎలాంటి చర్చ లేకుండా చట్టం చేయడం అన్యాయం. వామపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలి. పేదల తరుపున ఐక్యంగా పోరాడి కొత్తచట్టాన్ని తిప్పి కొట్టాలి.

రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుంది

- వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు

ప్రజల దృష్టిని మరల్చేందుకే, ఒకపక్క ఉపాధి పనుల్లో పని దినాలను 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి 90 :10 నిష్పత్తి ఉన్న వాటాను 60: 40 నిష్పత్తికి మార్చి బాధ్యతనుండి వైదొలగాలని చూస్తుంది. సిపిఎం చేసే పోరాటాలలో తమ వంతు సంపూర్ణ మద్దతును ఇస్తాం.

సోషల్ మీడియాను వినియోగించుకోవాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు

ప్రభుత్వ విధానాలను ఎండగట్టే విధంగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పార్లమెంట్ సమావేశాలు జరుగితే ఏమి నష్టం రాబోతుందో అనే ఆలోచన వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పార్లమెంట్ ద్వారా ప్రజలకు నాశనం చేసే విధానాలే వస్తున్నాయి. బిజెపి అనుబంధ సంస్థలు వాట్సప్ ట్విట్టర్లను ఉపయోగిస్తూ ప్రచారం చేసుకుంటుంది.

దేశం ఆర్థిక సంక్షోభంలోకి పోతుంది

- సిఐటియు జిల్లా నాయకులు ఎం.గోపాల్

ప్రజలు పోరాటాల్లోకి రాకుండా చేస్తూ నాలుకోట్ల జాబ్ కార్డులను తీసివేసింది. గాంధీని చరిత్రలో లేకుండా చేయడానికి బిజెపి ప్రయత్నం చేస్తుంది. మోడీ విధానాల వల్ల దేశం ఆర్థిక సంక్షోభంలోకి పోతుంది. శ్రామిక సంఘాలను చైతన్యం చేసి ఉద్యమాల్లోకి తీసుకురావాలి.

చట్టాన్ని మార్చడం దుర్మార్గం

- సి.గురు శేఖర్, వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు

ప్రజల సమస్యలు నిరుద్యోగాన్ని పక్కదోవ పట్టించడానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న పన్నాగం. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుంది. పేదల పక్షాన నిలిచి సిపిఎం చేసే ఉద్యమాల్లో తమ సంపూర్ణ మద్దతు ఉంటుంది.

ఉపాధి హామీ చట్టాన్ని మార్చడం సరికాదు

- రాఘవేంద్ర, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

ఉపాధి హామీ చట్టం ద్వారా కనీసం రెండు పూటలైనా తిండి దొరికేది. బిజెపి తెచ్చిన చట్టాన్ని రద్దు చేసే వరకు ఏ కార్యక్రమాలు చేసినా డివైఎఫ్ఐ గా తమ సంపూర్ణ మద్దతు ఉంటుంది.

తమ సంపూర్ణ మద్దతు ఉంటుంది

- రాఘువేంద్ర నాయుడు వైసిపి నాయకులు

వామపక్ష పార్టీలు చేసే ఏ కార్యక్రమానికైనా వైసిపి సంపూర్ణ మద్దతు ఉంటుంది. బిజెపి ప్రభుత్వం చేయు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేసే పోరాటాలకు అండగా ఉంటాం.

పథకం మార్పు అంతా కేంద్రం నిర్ణయమే

- డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి

ఉపాధి హామీ చట్టం పేరు మార్చే నిర్ణయాధికారం అంతా కేంద్రానికే ఉంటుంది. ఈ చట్టం ద్వారా గ్రామాల్లో చిన్న చిన్న చెరువులు బాగుపడి భూగర్భ జలాలు పెరిగి రైతులు పని దొరికేది. రైతులు వీటిని ఉపయోగించుకుని బాగుపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి దొరికేది. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేకుండా చేసి మతాలు,కులాల చుట్టూ తిరిగేలా చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుంది. 125 రోజులకు పని దినాలు పెంచి, 60 శాతానికి తమ వాటాను తగ్గిస్తే 75 రోజులు మాత్రమే పని దొరుకుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక డిగ్రీలు, పీజీలు చేసిన వారు కూడా ఉపాధి పనులకు పోతున్నారు. గ్రామ సభలు జరిపి గ్రామంలో ప్రజలను ,నిరుద్యోగులను చైతన్యం చేయాలి.

ఐఎస్ఓ సర్టిఫికెట్స్ అందుకుంటున్న ఆర్‌యు విసి వెంకటబసవరావు, తదితరులు

ఆర్‌యుకు ఐఎస్‌ఓ గుర్తింపు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టర్

ఇ-గవర్నెన్స్ సర్టిఫికేషన్ తోపాటు ఐఎస్ఓ సర్టిఫికేషన్‌తో రాయలసీమ విశ్వవిద్యాలయం 4స్టార్ రేటింగ్ సాధించడంపట్ల వైస్ ఛాన్స్ లర్ ఆచార్య వి. వెంకట బసవరావు హర్షం వ్యక్తంచేశారు. హైమ్ సర్టిఫికేషన్ సంస్థ ప్రతినిధులు ఎ. శివయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయం లోని వివిధ విభాగాలను, కార్యాలయాలను, హాస్టళ్లను సందర్శించి మొత్తం ఏడు సర్టిఫికెట్లను అందించడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. బుధవారం విశ్వవిద్యాలయంలోని సమావేశ భవనంలో ఏడు సర్టిఫికెట్లను ప్రతినిధులు వైస్ ఛాన్సలర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎన్‌టికె.నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయకుమార్ నాయుడు, ప్రిన్సిపాల్ సి.విశ్వనాథరెడ్డి, ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ పివి. సుందరానంద్, డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ సివి. కృష్ణారెడ్డి, ఐక్య ఎ సి డైరెక్టర్ ఆచార్య ఆర్. భరత్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేతన సవరణలో జాప్యం వద్దు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న జె.రఘుబాబు

వేతన సవ రణలో జాప్యం చేయకుండా అమలు చేయాలని హెచ్ ఆర్‌జిఐఇఎ సంయుక్త కార్యదర్శి జె.రఘుబాబు అన్నారు. 2022 ఆగస్టు ఒకటి నుండి ఇవ్వాల్సిన వేతన సవరణ వెంటనే ఇవ్వాలన్నారు. నూతన పెన్షన్ లో 14శాతం ప్రభుత్వవాటా ఇవ్వాలని, కుటుంబ పెన్షన్ 30శాతం చేయాలని, నాలుగు ప్రభుత్వ సాధారణ బీమా కంపెనీలు నేషనల్, న్యూ ఇండియా, ఓరియెంటల్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ఉద్యోగులు, అధికారుల సంయుక్త ఫోరం జెఎఫ్‌టియు పిలుపునిచ్చింది. ఒప్పందం కుదిరి చాలాకాలమైనా దాన్ని అమలు పరచడంలో జాప్యం తగదని బుధవారం నేషనల్ ఇన్సూరెన్సు కంపెని డివిజనల్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో జరిగిన ప్రదర్శనలో నాయకులు రఘుబాబు, శివనారాయణ, క్రిష్ణ, దస్తగిరి, ఆజాంబాష, పవన్, నవీన్, సాయి, వెంకటరావు, పెన్షనర్ల సంఘం నాయకులు బాలాజీరావు, అజీజ్, ఎల్లయ్య, సూర్యనారాయణాచారి, శ్రీనివాసరావు కోరారు. నాలుగు కంపెనీల యాజమాన్యం జిప్సా పెరిగిన జీతాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 29న నాలుగు కంపెనీల ప్రధాన కార్యాలయాలు, ప్రాంతీయ కార్యాలయాలవద్ద ధర్నాలు, జనవరి 5న సగం రోజు సిట్‌ఇన్ ధర్నా, భోజన విరామ ప్రదర్శనలు, జనవరి 9న ఒకరోజు సమ్మెకు జాయింట్ ఫోరం పిలుపునిచ్చిందని తెలిపారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం

-బిసిలకు, మహిళలకు ప్రాధాన్య అభినందనీయం

-ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం

-టిడిపి జిల్లా అధ్యక్షులుగా కృష్ణమ్మ పదవి స్వీకారం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న గుడిసెకృష్ణమ్మ

టిడిపి అభివృద్ధికి జిల్లాలో తన సాయ శక్తులా కృషి చేస్తానని నూతన టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు అన్నారు. బుధవారం వారు జిల్లా పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకుల సమక్షంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి గుడిసె కృష్ణమ్మపేరును, ప్రధాన కార్యదర్శిగా పూలనాగరాజు పేరును ప్రకటించినందున ఇప్పటివరకు జిల్లా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న పాలకుర్తి తిక్కరెడ్డి వారికి బుధవారం జిల్లా పార్టీ కార్యాలయం కర్నూలులో బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమానికి కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మాజీమంత్రి కెఇ ప్రభాకర్, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, పార్టీ నాయకులు కెవి సుబ్బారెడ్డి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలకు ముందు జిల్లా తెలుగుదేశం పార్టీ బాధ్యతలను నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లాలో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక స్థానాలు గెలిపించడంలోనూ పార్లమెంటు అభ్యర్థిని గెలిపించడంలోనూ శక్తి వంచన లేకుండా కృషి చేశామన్నారు. బీసీలు, మహిళలకు ప్రాధాన్యతనివ్వడం టిడిపికి కొత్తేమీ కాదన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఇద్దరు మహిళలకు ప్రాధాన్యత కల్పించారని, అందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల్లో కూడా పార్టీని విజయపథం వైపు నడిపించేందుకు కృషి చేయాలని జిల్లాలోని నాయకుల సమన్వయంతో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని నూతన అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులకు సూచన చేశారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయండి

శ్రామిక్ ఉత్సవ్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

శ్రామిక్ ఉత్సవ్‌లో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ .రాధాకృష్ణ

సిఐటియు ఆల్ ఇండియా 18వ, మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కర్నూలు ఓల్డ్ సిటీ సిఐటియు నాయకులు రాంబాబు ఆధ్వర్యంలో సూర్జీత్ భవన్ దగ్గర శ్రామిక ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు బసవరాజు, అధ్యక్షతన పిఎన్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, కళాకారులు, జొహరాపురం షరీఫ్‌నగర్‌భారతి ఆధ్వర్యంలో ట్యూషన్ విద్యార్థులు, బుధవారపేట కెవిపిఎస్ కమిటీ కృష్ణ , విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవిభజన తర్వాత మన రాష్ట్ర విశాఖ మహానగరంలో తొలిసారి జరుగుతున్న సిఐటియు ఆల్‌ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఇప్పటికే కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక కోడ్లను అమలు చేస్తున్నాయన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్మడం లేదా మూసేయడం చేస్తున్నారన్నారు. 8 గంటల పని విధానాన్ని 13 గంటలు చేస్తూ శ్రమదోపిడీకి గురి చేస్తున్నారన్నారు. సమాన పనికి సమానవేతనం, పని భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయడమా, మూసి వేయడమా అనే దుర్మార్గమైన ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొంగాటా ఆడుతున్నాయని విమర్శించారు. ఇలాంటి తరుణంలో మన రాష్ట్రంలో ఈనెల 31 నుండి జనవరి 4వరకు జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. అందువలన అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభను జయప్రదం చేయాలన్నారు. జనవరి4న బహిరంగ సభకు కార్మికులు బారీ ఎత్తున తరలిరావాలని కోరారు. జోహరాపురం చిన్నారుల నృత్యం, రైతు ఏకపాత్రాభినయం బుధరపేట చిన్నారుల అంబేత్కర్ రూపకం అలరించాయి. పిఎన్ఎం కళాకారుల ఓ భార్య.. ఓ భర్త ఓ ఆది నాటిక ఆలోచింప చేసింది. పిడికిలెత్తి నిలబడతాం హక్కుల కై నిలబడతాం అంటూ నృత్యం, ప్రపంచ కార్మికులారా ఏకం కండి నృత్య ప్రదర్శనలు, పాటలు కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, విజయ్‌రామాంజనేయులు, సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్ , రచయిత పార్వతయ్య, పిఎన్ఎం నోమేశ్వరి , రాంబాబు , నాగస్వాములు , సుంకన్న ,బాలు , సుబ్బారాయుడు, కిట్టు , మహేంద్ర,బజారి,సరిత, లక్ష్మి, సుజాత, జోహరాపురం భారతి వేనమ్మ 40 మంది కళాకారులు పాల్గొన్నారు.

క్రైస్తవ పేదమహిళలకుచీరలు పంపిణీ చేసిన డాక్టర్ శంకర్ శర్మ

భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్పతనం

పేదమహిళలకుచీరలు పంపిణీ చేసిన డాక్టర్.శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద క్రైస్తవ మహిళలకు కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్ శంకర్ శర్మ చీరలు పంపిణీ చేశారు. కర్నూలు నగరంలోని గాయత్రీ ఎస్టేట్ లోని జై గురుదత్త పాలీక్లినిక్ లో ఆధరణ డే-కేర్ సెంటర్‌కు చెందిన మహిళలకు డాక్టర్‌శంకర్ శర్మ చీరలు పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను జరుపుకుంటారన్నారు. భారత దేశం మతసామరస్యానికి ప్రతీక అని అన్ని మతాలు, కులాల వారిని సమానంగా గౌరవించాలని కోరారు. ఏదేశమైనా అభివృద్ధి సాధించాలంటే మతసామరస్యం ముఖ్యం అన్నారు. మతసామరస్యం లేకపోతే అల్లర్లు, గొడవలు చోటుచేసుకొని అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. భారతదేశం లౌకిక దేశంగా ఉండాలని, స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన పెద్దలు అదే తరహాలో రాజ్యాంగం రచించారన్నారు. వారి ఆశయాలను నెరవేరుస్తూ అందరూ కలిసి మెలిసి అన్ని పండుగలు జరుపుకోవాలని సూచించారు. క్రిస్మస్ పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యం తో మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు. పేదరికం శాపం కాకుడదని ఉన్నవారు లేని వారికి చేతనైనంత సహాయం చేస్తే సమాజంలో అందరూ బాగుంటారని డాక్టర్ శంకర్ శర్మ కోరారు.



వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

మోడల్ స్కూల్ ను డిప్యూటీ ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్

మోడల్ స్కూల్ ను డిప్యూటీ ఎంపిడిఒ మహేశ్వరి బుధవారం తనిఖీ నిర్వహించారు. ప్రిన్సిపల్ వంశీ మోహన్‌రావు అధ్యక్షతన పదవతరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇక్కడే 100 రోజుల విద్యా తరగతులపై ఉపాధ్యాయులకు గుర్తు చేస్తూ 100శాతం ఉత్తీర్ణత దిశగా తీర్చి దిద్దాలని సూచించారు. క్రమ శిక్షణతో మెలగాలని పది ఉత్తీర్ణత అనంతరం ఉన్నత చదువులపై దృష్టి సారించి భవిష్యత్తులో స్థిరపడేందుకు లక్ష్యాలను అదిగమించాలని విద్యార్థులను కోరారు.

ఆర్ఎస్‌కెలో అధికారులతో మాట్లాడుతున్న బంగారు రాజు

చిప్పగిరిలో నీతి అయోగ్ అధికారి పర్యటన

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలో నీతి అయోగ్ ప్రత్యేకాధికారి బంగారు రాజు బుధవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ప్రభుత్వ విధులు నిర్వర్తించే కార్యాలయాలు, కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం, జూనియర్ కళాశాల, కెజిబివి, ప్రభుత్వాస్పత్రి, రైతు సేవా కేంద్రం, వెలుగు కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. కార్యాలయాల్లో నిర్వర్తించే విధులపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. రైతు సేవా కేంద్రంలో ఎ.శ్రీరామ్ ప్రవీణ్‌తో ప్రకృతి వ్యవసాయంపై తీసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెలుగు కార్యాలయంలో పొదుపు రుణాలు పొందిన మహిళలతో మాట్లాడుతూ... మహిళలందరూ రుణాలు తీసుకుని ఏదో ఒక వ్యాపారం చేస్తూ సొంత కాళ్లపై నిలబడి అభివృద్ధి చెందాలని సూచించారు. అలాగే పలువురు మహిళలతో మాట్లాడుతూ... రుణాలతో ఏయే వ్యాపారాలు చేస్తూ అభివృద్ధి పథంలో ఉన్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు. బంగారు రాజును చిప్పగిరి సర్పంచి గోవిందరాజులు పూలమాల, శాలువాతో సన్మానించారు. డిఎల్‌డిఒ రామచంద్ర రెడ్డి, తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, పరిపాలనాధికారి శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాస్ రెడ్డి, ఎంఇఒ సావిత్రమ్మ, పంచాయతీరాజ్ ఎఇ సోమప్ప, ఆర్‌డబ్ల్యుసి ఎఇ వెంకటరమణి, హౌసింగ్ ఎఇ విజయకుమార్, ఎపిఎం శివయ్య, ఏపీవో జుబేర్ అహ్మద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఈరమ్మ, ఆస్పిరేషనల్ అధికారి నరసింహులు, పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, విఆర్‌ఒ గోవిందప్ప పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడదాం
- డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి - దేవనకొండ

సమాజ అభివృద్ధిలో యువతది కీలక పాత్ర అని, అటువంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై సమాజానికి, కుటుంబానికి భారంగా మారుతున్నారని, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, ఎఎస్ఐ ఎసిబి శ్రీనివాసులు పేర్కొన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా బుధవారం మండలంలోని తెర్నేకల్ గ్రామం నుంచి దేవనకొండ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. తెర్నేకల్, దేవనకొండ గ్రామాల్లో మండల కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన బహిరంగ సభలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ... సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో యువతది ప్రధాన పాత్ర అని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు అమ్మే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. మండలంలో గంజాయి వినియోగం పెరుగుతోందని తెలిపారు. యువత చేయి చేయి కలిపి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. సంఘీభావంగా తెర్నేకల్, దేవనకొండ జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు, డిటిఎఫ్ నాయకులు గాజె రోషన్న, నబీరసూల్, డిప్యూటీ తహశీల్దార్ రవి పాల్గొని మాట్లాడారు. డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి.బాలకృష్ణ, జిల్లా నాయకులు రవి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ బాషా, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర, డివైఎఫ్ఐ మండల నాయకులు జిఎస్ఆర్.నాగేంద్ర, అనిల్ కుమార్, వీరేంద్ర, నాయుడు, కెబి.నాగేంద్ర, కౌలట్ల, ప్రజా సంఘాల నాయకులు దొడ్డప్ప, పరమేష్, లక్ష్మిరెడ్డి, కెపి.రాముడు పాల్గొన్నారు.

ర్యాలీలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

పోలీసుల అత్యుత్సాహం..!

- చట్టాన్ని తుంగలో తొక్కిన ఖాకీలు - వారెంట్ లేకుండా కోర్టులోనే అరెస్టు
- పోలీసుల చర్యపై న్యాయవాదుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఆలూరు

చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని తుంగలో తొక్కిన సంఘటన బుధవారం పత్తికొండలో కలకలం రేపింది. ఈనెల 19న చిప్పగిరి మండలం దేగులపాడు గ్రామానికి చెందిన రైతు ఉనేబాద్ శివయ్య సర్వే నెంబర్లు 173, 176లో గంజాయి సాగు చేశారనే ఆరోపణలున్నాయి. ఈ కేసులో భాగంగా బుధవారం శివయ్య పత్తికొండ కోర్టుకు హాజరవ్వడానికి స్వచ్ఛందంగా వెళ్లారు. కోర్టు ప్రాంగణంలోనే పోలీసులు చట్టబద్ధమైన అరెస్టు ప్రక్రియను పాటించకుండా ఎలాంటి వారెంట్ లేకుండా ప్రజల సమక్షంలోనే శివయ్యను మెడ పట్టుకుని గుంజుకుంటూ జీపులోకి ఎక్కించి తీసుకెళ్లడం తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన న్యాయవాదులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన వ్యక్తిని ఈ విధంగా అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని, కోర్టు గౌరవాన్ని, న్యాయవ్యవస్థను పోలీసులు అవమానించారని న్యాయవాదులు మండిపడ్డారు. చట్ట ప్రకారం కోర్టు అనుమతి, స్పష్టమైన విధి విధానాలు తప్పనిసరి అని తెలిపారు. ఇవేవీ పాటించకుండా పోలీసులు వ్యవహరించడంపై న్యాయవర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. చట్టాన్ని రక్షించాల్సిన వ్యవస్థే చట్టాన్ని ఉల్లంఘిస్తే ప్రజలకు న్యాయం ఎక్కడ దొరుకుతుందనే ప్రశ్న ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది.

ఉనేబాద్ శివయ్యను అరెస్టు చేస్తున్న పోలీసులు

రేఖా నర్సింగ్ హోమ్ ప్రారంభం

- ఆధునిక సదుపాయాలతో ఆర్థోపెడిక్, గైనకాలజీ కేర్ హాస్పిటల్

హాజరైన వై.ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని పెద్ద పార్కు రోడ్డులో రేఖా నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించారు. ఆధునిక సదుపాయాలతో ఆర్థో పెడిక్, గైనకాలజీ కేర్ హాస్పిటల్ ప్రారంభమైంది. బుధవారం స్త్రీ ప్రసూతి గర్భకోశ నిపుణులు డాక్టర్ రేఖా సింధూరి, ట్రామా, కీళ్ల మార్పిడి, వెన్నుపూస ఆపరేషన్ నిపుణులు డాక్టర్ టి.కార్తీక్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి హాజరై కొన్ని విభాగాలను ప్రారంభించారు. హాస్పిటల్‌లో ఆధునిక సదుపాయాలతో సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ కె.రేఖ సింధూరి ప్రసూతి, సంతాన ప్రాప్తి చికిత్స, స్త్రీ రోగాలు, మహిళా ఆరోగ్య పరీక్షలు, ఆర్థోకు సంబంధించి డాక్టర్ టి.కార్తీక్ ఆధ్వర్యంలో చికిత్సలు చేయనున్నట్లు చెప్పారు. టౌన్ బ్యాంకు ఛైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వ్యాపారవేత్త ప్రతాప్ రంగయ్య శెట్టి, ప్రతాప్ శ్రీకాంత్ శెట్టి, ప్రకాష్ జైన్, దయాసాగర్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- సొసైటీ ఛైర్మన్ కొండా రామాంజనేయులు, సర్పంచి గోవిందరాజులు, టిడిపి కన్వీనర్ పురుషోత్తం

ప్రజాశక్తి - చిప్పగిరి

మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు సొంత కాళ్లపై నిలబడి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని సొసైటీ ఛైర్మన్ కొండా రామాంజనేయులు, సర్పంచి గోవిందరాజులు, టిడిపి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం తెలిపారు. బుధవారం చిప్పగిరిలో టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు 'అక్షిత ఛారిటబుల్ ట్రస్ట్' సౌజన్యంతో అర్హులైన మహిళలకు సబ్సిడీ ధరపై కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. నాయకులు పోతురాజు రాముడు, గోపాల్, నారాయణస్వామి, వీరాంజి, రామకృష్ణ పాల్గొన్నారు.


మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

సాతనూరు నుంచి వలస

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని నదీతీర గ్రామమైన సాతనూరులో బుధవారం 10 కుటుంబాలు గుంటూరుకు వలస వెళ్లాయి. గ్రామస్తుల వివరాల మేరకు... తుంగభద్ర డ్యామ్ నుంచి వచ్చే నీటితో సాతనూరు గ్రామంలో ప్రతేడాది రెండు పంటలు పండేవి. ఈఏడాది ఒకే పంటతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో చాలా కుటుంబాలు ఇప్పటికే వలస వెళ్లాయి. తుంగభద్ర డ్యామ్‌లో 19వ గేటు ఊడిపడడంతో ముందు జాగ్రత్తగా గేట్లకు మరమ్మతులు చేపడుతున్నామని, రెండో పంటకు నీళ్లు ఇవ్వడం సాధ్యం కాదని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాల్లో పనుల్లేక గ్రామం మొత్తం వలస బాట పట్టారు. రెండో పంట లేదు. ఇక్కడ ఉంటే పనులు లేక తిండి దొరకని పరిస్థితి వస్తుందని గ్రహించి, బతుకుదెరువు కోసం వలస వెళ్తున్నట్లు కూలీలు తెలిపారు. గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న తుంగభద్ర నదిలో నీరు లేకపోవడంతో ఇప్పటికీ నదీతీర గ్రామాల్లో రెండు పంటలు పండే భూములు, బీడు భూములుగా మారాయని వాపోయారు. రాబోయే వేసవిని తలుచుకుంటేనే తాగడానికి నీరు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాతనూరు గ్రామం నుంచి వలస వెళ్తున్న కూలీలు

నదిలో నీరు లేక బీడుగా మారిన పొలాలు

బుట్టా ఫౌండేషన్ ద్వారా తాగునీటి సరఫరా

- వైసిపి మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్

ప్రజాశక్తి - నందవరం

క్రిస్మస్ సందర్భంగా నందవరం ఎస్సీ కాలనీలో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసినట్లు వైసిపి మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ తెలిపారు. కాలనీలో పండగ సమయంలో నీటి కొరతతో ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతో వైసిపి కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ మౌలిక సదుపాయాలను కల్పించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.

నీటిని సరఫరా చేస్తున్న ట్యాంకర్లు

ఉపాధి హామీ ముద్దు.. వి జి రామ్ జి వద్దు : సిపిఐ

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఉపాధి హామీ చట్టం పేరు మార్చి తూట్లు పొడిచే విధానాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం పేరు మార్చి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్, మిషన్ అజీవిక గ్రామీణ్' అనే కొత్త బిల్లును తెచ్చిన కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ, రాష్ట్రాలపై పెను భారాలను మోపడం దుర్మార్గమని విమర్శించారు. బుధవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, తహశీల్దార్ పి.రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు, మండల కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నాయకులు నరసన్న, శ్రీనివాసులు, యూనుస్, సుధాకర్, రఘు, మజీద్, షాకీర్, శేఖర్, ఇలియాజ్, బడేసావలీ, అభికృష్ణ, రియాజ్, లింగన్న, బొబ్బిలి పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

- టిడిపి నాయకులు నివాళి

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని మాచాపురం గ్రామానికి చెందిన సప్పోగు క్రాంతికుమార్ (28) గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... క్రాంతికుమార్ హైదరాబాదులోని ఓ ప్రయివేట్ కంపెనీలో పని చేస్తుండేవారు. క్రిస్మస్ పండగ నేపథ్యంలో మంగళవారం ఆయన స్వగ్రామం మాచాపురం వచ్చారు. రాత్రి 8 గంటల సమయంలో కడుపు నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు. కొద్ది సమయానికి ఛాతిలో నొప్పి ఉందని తెలపడంతో ఎమ్మిగనూరు ఆస్పత్రికి ఆటోలో బయల్దేరారు. మార్గమధ్యంలో మృతి చెందారు. క్రాంతికుమార్‌కు 18 నెలల క్రితం సువర్ణతో వివాహమైంది. చిన్న వయస్సులోనే ఆయన మృతి చెందడంతో కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. భర్త మరణంతో భార్య రోధనలు చుట్టుపక్కల వారికి కన్నీరు తెప్పించాయి. వసంత్, సుజాతమ్మకు ముగ్గురు సంతానం. క్రాంతి కుమార్ రెండో సంతానం. పండగకు కుమారుడు రావాలని కోరామని, పిలుపుమేరకు రెండు రోజుల ముందు వచ్చారని, వచ్చిన రోజే మృతి చెందారని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రోధించారు. క్రాంతికుమార్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

టిడిపి నాయకులు ఖాసీంవలీ నివాళి

క్రాంతికుమార్ మృతి వార్త తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలీ మాచాపురం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టిడిపి యువ నాయకులు వలీబాష, గ్రామ అధ్యక్షులు రంజాన్, మాబు హుస్సేన్, నందవరం రహిమాన్ బాష, రఫీక్, సత్యారెడ్డి, ఉదయ్ గౌడ్, సామ్యేల్ పాల్గొన్నారు.

క్రాంతికుమార్ (ఫైల్)

మృతదేహానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

IN THE COURT OF THE HON'BLE IST ADDITIONAL DISTRICT JUDGE KURNOOL
I.A.No.60/2025 INO.S. No. 18/2025

J. Neelaja & 3 Others. ...Petitioners
Vs
J. Lokeswari Bai & 5 Others. ...Respondents

NOTICE TO RESPONDENT NO. 6

Respondent no.6
The State Bank of India, Staff Co-Operative Housing Society Ltd, (Regd P.No.1154) Kunool Rept by its secretary, Kurnool, Kurnool District.

Please take notices that the above petitioners have filed above petition against you and others for appointment of receiver to protect the petition schedule properties. In spite of notices through court and registered post you are avoiding the same. Hence this notice. You should appear before the Hon'ble court on 28.01.2026 by 10:30 am either in person or through advocate: otherwise the matter will be decided in your absence.

By Order
ADDRESS FOR SERVICES:
S.SIVA RAMA KRISHNA PRASAD,
S.J.SHAREEF,
ADVOCATE FOR PETITIONERS,
KURNOOL.

IN THE COURT OF THE HON'BLE IST ADDITIONAL DISTRICT JUDGE::KURNO0L
O.S. No. 18/2025

J.Neelaja & 3 Others. ...Plaintiffs
Vs
J. Lokeswari Bai & 5 Others. ...Defendants

SUMMONS TO DEFENDANT NO. 6

Defendant no.6
The State Bank of India, Staff Co-Operative Housing Society Ltd, (Regd P.No.1154) Kurnool Rept by its seeretary, Kurnool, Kurnool District.

Please take summons that the above plaintiffs have filed above suit against you and others for partition of plaint schedule properties. In spite of summons through court and registered post you are avoiding the same. Hence this summons. You should appear before the Hon'ble court on 28.01.2026 by 10:30 am either in person or through advocate: otherwise the matter will be decided in your absence.

By Order
ADDRESS FOR SERVICES:
S.SIVARAMA KRISHNA PRASAD ,
S.J.SHAREEF ,
ADVOCATE FOR PLAINTIFFS,
KURNOOL

IN THE COURT OF (SPL MOBILE) JUNIOR CIVIL JUDGE :KURNOOL
O.S. NO. 709 /2024

A.E. Murali Krishna. ...Plaintiff
-Vs-
K. Arun Kumar. ...Defendant

ప్రతివాదికి దావా సమన్లు

K. Arun Kumar S/o K.Narasimhaiah Setty,
H.No. L.I.G-II-123.H.B Colony,
Kurnool City and District.

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి ప్రామిసరీ బాకీ బాపత్తు దావా మొత్తము రూ.2,77,100/- ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 08-01-2026 తేది ఉదయం 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింప బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 08-01-2026

ఎస్.మాధవి,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KURNOOL
OS.No.4/2024

Andhra Pradesh Grameena Bank, Main Branch, Kurnool, by its Chief Manager. ...Plaintiff
-Versus-
S.Imran Basha & another.
...DEFENDANT. NO.1
Zakir Hussain, S/o. Hamid Basha,
H.No:49/1A-170, Maddur Nagar, Kurnool
Presently residing at
H.No: 50/752-177, Tagore Nagar, Kurnool
...DEFENDANT. NO.2

రెండవ ప్రతివాదికి సమన్లు

వాది, ప్రతివాదులైన మీ మీద మొత్తము రూ.1,15,543/-లు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా ధాఖలు చేసినారు. సదరు దావాలో కోర్టువారు ప్రతివాదులైన మీకు కోర్టు ద్వారాను రిజిస్టర్ పోస్టు ద్వారాను మీకు సమన్లు పంపినను మీరు సమన్లు తీసుకోనందున ఇందుమూలముగా మీకు తెలియజేయడము ఏమనగా మీ హాజరు నిమిత్తము పైన తెలిపిన కోర్టులో తేదీ.08-01-2026 నాడు కేసు వాయిదా వున్నది. పై తేదీనాడు మీరుగానీ, మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వు మేరకు

వాయిదా తేదీ : 08-01-2026
సమయము: ఉదయం. గం.10-30 ని.లకు

బి.అమరనాథ్,
అడ్వకేటు, కర్నూలు

మహిళా శక్తికి నాయకత్వ బాధ్యత అభినందనీయం

- గుడిసె కృష్ణమ్మకు ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి అభినందనలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మహిళా శక్తికి టిడిపి జిల్లా నాయకత్వ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులుగా గుడిసె కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజు యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. రాఘవేంద్రరెడ్డి, టిడిపి యువ నాయకుడు ఎన్.రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... వాల్మీకులకు పెద్దపీట వేసి జిల్లాస్థాయిలో కీలక బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. కృష్ణమ్మ నాయకత్వంలో జిల్లాలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. టిడిపి పెద్దకడబూరు మండల మాజీ కన్వీనర్ ఈరన్న, కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, కోసిగి మండల మాజీ అధ్యక్షులు జ్ఞానేష్, సతీష్ నాయుడు, పెద్దకడబూరు మండల అధ్యక్షులు బసలదొడ్డి మల్లికార్జున పాల్గొన్నారు. అలాగే ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బి.లక్ష్మన్న కృష్ణమ్మను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

అభినందనలు తెలుపుతున్న రాఘవేంద్ర రెడ్డి

అభినందనలు తెలుపుతున్న లక్ష్మన్న

దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సక్రమమైన మార్గంలో నడిపే ఉపాధ్యాయులకు సమాజంలో సముచిత స్థానం ఉందని ప్రధానోపాధ్యాయులు రవి తెలిపారు. పట్టణంలోని లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల బదిలీ అయిన వి.రమేష్ నాయుడు, టి.గురురాజా, ఎమ్.అబీదా బేగం, ఎ.ఇందిరా ప్రియాంకకు శాలువా వేసి, జ్ఞాపిక అందజేసి సన్మానించారు. విద్యార్థుల అభ్యాసంలో, పాఠశాల అభివృద్ధిలో వారు చూపిన కృషిని స్థానికులు సాయిరాం, నాగేంద్ర, థామస్ అభినందించారు. సెయింట్ ఆంథోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయులు ఎక్కడ పని చేసినా విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు జి.వీరచంద్ర యాదవ్, గిడ్డా రెడ్డి, మహేశ్వరి, శ్రీనివాసులు, శ్రీరాములు, చక్రపాణి, హనుమంతు, మధుసూదన్, రామకృష్ణ, శివ, రామాంజి, భార్గవి, అనిల్, గోవిందు, వికాస్ పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

ప్రజాశక్తి - హాలహర్వి

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ ఈశ్వర రావు బుధవారం స్థానిక జాతీయ రహదారి 167పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల ఎంతోమంది ప్రయాణికులు చనిపోతున్నారని తెలిపారు. ప్రమాదాల తీవ్రత గుర్తించి.. యువత, విద్యార్థులు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని చెప్పారు. అతివేగంగా వెళ్లకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరాలని కోరారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఈశ్వరరావు

వైభవంగా మారెమ్మ, దేవమ్మ దేవర

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చిలకలడోన గ్రామంలో వెలసిన మారెమ్మ, దేవమ్మవ్వ దేవర ఉత్సవాలు బుధవారం వైభవంగా సాగాయి. దేవర సందర్భంగా గ్రామ దేవత దేవమ్మ, మారెమ్మలకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. గ్రామస్తులు వివిధ రకాల పిండి వంటలు వండి మహిళాలు కుంభాలతో మారెమ్మ, దేవమ్మ అమ్మవార్ల దేవాలయానికి వెళ్లి, పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. మారెమ్మ, దేవమ్మ ఆలయాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. దేవరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సిఐ రామాంజులు ఆధ్వర్యంలో ఎస్ఐ మల్లికార్జున సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుంభాలతో వస్తున్న మహిళలు

'జిల్లాపై ద్వంద వైఖరి విడనాడాలి'

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా సాధనకు అన్ని వర్గాల ప్రజలూ సంఘీభావం తెలుపుతూ ఆందోళన చేస్తున్నా అధికార పార్టీ నాయకులు రెండు నాలుకల ధోరణి అవలంభిస్తూ ఉద్యమాన్ని పక్కదోవ పట్టిస్తే చూస్తూ ఊరుకోబోమని న్యాయవాదులు హెచ్చరించారు. ఆదోని జిల్లా సాధనకు జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష బుధవారం 39వ రోజుకు చేరింది. దీక్షలో న్యాయవాదులు సునీత రెడ్డి, లలిత, వీరేష్, మల్లేశప్ప, సాయన్న, అబ్దుల్ ఆజాద్, శ్రీధర్ సింగ్, నల్లారెడ్డి, లోకేష్ కూర్చున్నారు. దీక్షల్లో కూర్చున్న వారికి జెఎసి నాయకులు రఘురామయ్య, వీరేష్, దస్తగిరి నాయుడు, కృష్ణమూర్తి గౌడ్, కుంకనూరు వీరేష్ పూలమాలలు వేసి స్వాగతం పలికారు. సీనియర్ న్యాయవాదులు అబ్దుల్ రఫీ, జీవన్ సింగ్, శ్రీరాములు, లోకేష్, యుజి.శ్రీనివాసులు, విజయభాస్కర్ రెడ్డి, అబ్దుల్లా, సుగుణమ్మ, వైఆర్.మల్లికార్జున, సీనియర్ న్యాయవాది విశ్వనాథ్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఆదోని జిల్లా ఉద్యమం రోజురోజుకూ తీవ్రమవుతోందని చెప్పారు. ఈ తరుణంలోనే ఎమ్మిగనూరు జిల్లా చేయాలని అక్కడ ఎమ్మెల్యే డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి కట్టడి లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఆదోని ప్రజల మనోభావాలను దెబ్బ తీసేలా కొందరు నాయకులు వ్యవహరిస్తున్నారని, పద్ధతి మార్చుకోకపోతే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. జెఎసి నాయకులు ఆదినారాయణ రెడ్డి, నూర్ అహ్మద్, అశోకనందరెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, సంగీత విద్వాంసులు బండగౌడ్ రుద్రాక్షలు, మహేష్, శివాజీ నాయుడు, శంకరయ్య, సుగుణమ్మ, ప్రకాష్ శిబిరానికి మద్దతు తెలిపారు.

'ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించాలి'

ప్రజాశక్తి - నందవరం

ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించాలని విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల (జెఎసి) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నందవరం సహకార వ్యవసాయ పరపతి కార్యాలయం దగ్గర నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మిగనూరు పట్టణాన్ని జిల్లాగా ప్రకటించాలని, జిల్లాకు కావాల్సిన అన్ని సదుపాయాలూ ఇక్కడ పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. వేల ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని, సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా పట్టణానికి దగ్గరలో తుంగభద్ర నది ఉందని చెప్పారు. ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటిస్తే ఉపాధి, విద్య అవకాశాలు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జెఎసి నాయకులు రంగయ్య, చిన్ని ప్రసాద్, చిన్న, ఎల్లప్ప, వరుణ్, తేజ, రహిమాన్, రఫిక్, వీరేష్, వెంకటేష్ రెడ్డి, దుల్లయ్య, గడ్డం నాగప్ప, దస్తగిరి, మహేష్, గజేంద్ర నాయుడు, జగదీష్, చంద్ర, లక్ష్మన్న, అజయ్, మల్లప్ప గౌడ్, నల్లంగి మల్లికార్జున గౌడ్, వెంకటేష్, పోతప్ప, ఆమోస్, మాలమహానాడు లక్ష్మన్న, రంగస్వామి, అంజి, రామాంజి పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

సోదరభావంతో మెలగాలి

- భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ సురేంద్ర బాబు

ప్రజాశక్తి - ఆదోని

సాటి వారి పట్ల దయ, ప్రేమ కలిగి సోదరభావంతో జీవించడం అలవర్చుకోవాలని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ సురేంద్ర బాబు తెలిపారు. బుధవారం భాష్యం స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంతో ఉరకలు వేస్తూ క్రిస్మస్ తాత వేషధారణ, దేవకన్యల వేషధారణలో అలరించారు. సురేంద్ర బాబు మాట్లాడుతూ... లౌకిక దేశంలో అన్ని మతాల ఆచార, వ్యవహారాలను గౌరవించడం బాధ్యతగా ఉండాలన్నారు. బాల్యం నుంచి ఇతరులను గౌరవిస్తూ మెలగడం నేర్పిస్తున్నామని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ భార్గవ పవన్, ప్రధానోపాధ్యాయులు శిరీష, సీనియర్ ఉపాధ్యాయులు కుమారి, అంజి, రోజా, దినేష్ పాల్గొని విద్యార్థులకు సందేశమిచ్చారు.

నారాయణలో..

నారాయణ పాఠశాలలో నిర్వహించిన సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ముందుగా రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఎజిఎమ్ రమేష్ కుమార్, ఆదోని నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి రెడ్డి హాజరయ్యారు. ఎజిఎం రమేష్ కూమార్ మాట్లాడుతూ... దేశానికి రైతు వెన్నెముకలాంటి వారని, ఉద్యోగికి సెలవు వచ్చినా, కంపెనీలకు తాళం పడినా, ప్రభుత్వాలు స్తంభించినా ఆగిన ప్రపంచాన్ని నడిపించేందుకు పరిగెత్తే వాడే రైతన్న అని తెలిపారు. చిన్నారులు వివిధ వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శాంట వేషధారణలో ఉన్న భాష్యం విద్యార్థులు

నారాయణ విద్యార్థులు

శ్రీమఠంలో రిషబ్ శెట్టి పూజలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ఆలయ ప్రాంగణంలో ఉన్న రిషబ్ శెట్టి

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామిని ప్రముఖ కన్నడ నటులు, దర్శకులు రిషబ్ శెట్టి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. బుధవారం స్వామివారి దర్శనార్థమై శ్రీమఠం చేరుకున్న వారికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారికి శేష వస్త్రం, ఫల మంత్రాక్షతలు జ్ఞాపికను అందజేసి ఆశీర్వదించారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

- వినియోగదారుల రక్షణ మండలి ఉపాధ్యక్షులు గౌసూల్ వర

ప్రజాశక్తి - ఆదోని

విజయవాడలో అవార్డు అందుకున్న గౌసూల్ వర

వినియోగదారులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరి స్తామని వినియోగదారుల రక్షణ మండలి ఉపాధ్యక్షులు గౌసూల్ వర తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐదుగురు ఐఎఎస్ అధికారుల చేతుల మీదుగా విజయవాడలో బుధవారం రాష్ట్ర అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు వినియోగ దారుల సంఘాలు ముందుంజలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర అవార్డు రావడానికి సహకరించిన జెసి నూరుల్ ఖమర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్‌ఛార్జీ నదీం హుస్సేన్, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు శివమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీ చట్టం రక్షణకు 27న చలో రాజ్ భవన్

వ్యవసాయకర్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్పు చేస్తూ పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తీసుకొని విబిజి రామ్ జి స్కీమ్ గా మార్పును వ్యతిరేకిస్తూ ఈనెల 27న చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి .వీరశేఖర్, ప్రధాన కార్యదర్శి కెవి. నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి నబీరసూల్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాలో ప్రతి సంవత్సరం ఐదు నుండి పది లక్షల వరకు వలసలు పోతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టే చట్టం దీన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంటులో బిల్లు పెడితే మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యులు 25 మంది పోటీ పడి ఆమోదం చేయడం దుర్మార్గమని అన్నారు. కరోనా కాలంలో గ్రామీణ పేదలు, అన్నివర్గాల ప్రజలకు తిండి పెట్టిందని,గ్రామీణ పేదలకు వరంగా ఉన్న ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా నుండి అధిక సంఖ్యలో గ్రామీణ పేదలు చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

తప్పిపోయిన బాలుడు... తల్లిదండ్రులకు అప్పగింత

ప్రజాశక్తి -కోడుమూరు

తప్పిపోయిన బాలుడిని అతని తల్లిదండ్రులకు కోడుమూరు పోలీసులు అప్పగించారు. కోడుమూరు ఎస్సై డి.వై స్వామి తెలిపిన వివరాల మేరకు కడిమెల్ల గ్రామమునకు చెందిన విష్? శివ అనే నాలుగు సంవత్సరముల బాలుడు తప్పిపోయాడు పోలీసులు పిల్లవాడిని స్టేషన్కు తీసుకొని వచ్చి అతని తల్లిదండ్రులు అయినా బోయ మల్లేశ్వరి రంగస్వామి లకు అప్పగించారు

వినియోగదారుల హక్కుల పై అవగాహన పెంచుకోవాలి

-జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా కెవిఆర్ కళాశాలలో నిర్వహించిన వారోత్సవాల ముగింపులో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 18 నుంచి 24 వరకు జిల్లావ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించిన వారోత్సవాల గురించి వివరించారు. ప్రతి వ్యక్తి రోజువారీ జీవితంలో వస్తువులు, సేవలు వాడుతున్నందున తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నాణ్యమైన వస్తువులు, సేవలు పొందడం ప్రతి వినియోగదారుడి హక్కు అని, లోపాలు ఉంటే వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019 ప్రకారం ఫోరమ్‌లు ఆశ్రయించాలని అన్నారు. ఆన్‌లైన్ కొనుగోళ్లు, డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. బిల్లులు, రసీదులు, వారంటీలు భద్రపరచుకోవాలని హితవు పలికారు. తప్పుడు ప్రకటనలు, మోసపూరిత ఆఫర్‌లపై జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చారు. విద్యాసంస్థల ద్వారా ఇలాంటి కార్యక్రమాలు యువతలో అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన, ప్రశ్నోత్తర, పరీక్షా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి ఎం.రాజా రఘువీర్, డిఎం సివిల్ సప్లయ్ వెంకటరాముడు, వినియోగదారుల కమిషన్ సభ్యులు నజ్మాకౌసర్, నారాయణరెడ్డి, ఆర్ఐఐ లాలప్ప, తూనికల డిప్యూటీ కంట్రోలర్ దయాకర్ రెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ ఫుడ్ సేఫ్టీ కూర్మనాయక్, అసిస్టెంట్ కమిషనర్ కమిషన్ టాక్స్ క్రైక్, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ, జిల్లా కార్యదర్శి శివమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

స్పోర్ట్స్ హాస్టల్‌ను తరలిస్తే చూస్తూ ఊరుకోం

-హైకోర్టులో పిల్ వేసి స్టే తీసుకువస్తాం

-క్రీడాకారుల నిరసనలో పాల్గొని సంఘీభావం ప్రకటించిన ఎస్‌వి మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలు లో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ హాస్టల్‌ను తిరుపతికి తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని వైసిపి జిల్లా అధ్యక్షుడు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం కర్నూలు స్టేడియం ఎదుట క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి, క్రీడాకారులకు సంఘీభావం తెలిపి ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరానికి తలమాణికంగా ఉన్న స్పోర్ట్స్ హాస్టల్‌ను తిరుపతి నగరానికి తరలించడం సిగ్గుచేటని అన్నారు. కర్నూలు నగరంలో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్ ను కాపాడుకోలేని నేతలు కర్నూలు నగరాన్ని స్పోర్ట్స్ సిటీగా ఎలా తీర్చిదిద్దుతారో చెప్పాలని ప్రశ్నించారు. కర్నూలు నుండి మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త వక్ఫ్ ట్రిబ్యునల్ తరలించే ప్రయత్నం చేశారని, వాటిని కోర్టు ద్వారా అడ్డుకున్నామన్నారు. కర్నూలు అభివృద్ధికి స్థానిక నేతల స్పందన కరువైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా క్రీడాకారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆయన హితోవు పలికారు. చిన్న చిన్న మరమ్మతులను కారణంగా చూపి స్పోర్ట్స్ హాస్టల్ ను కుట్రతో తిరుపతికి తరలించేందుకు చూస్తే హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకువస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల జేఏసీ నాయకులు నాగర్నతమయ్య, శ్రీనివాసులు, నరేంద్ర ఆచారి, నాయుడు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన ఐదుగురికి కౌన్సిలింగ్

-ఈగల్ టీం , కర్నూలు పోలీసులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు పట్టణంలో గంజాయి సేవిస్తూ, మత్తుకు అలవాటుపడి పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తులకు కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ,కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న డీ -అడిక్షన్ సెంటర్‌లో ఈగల్ టీం, కర్నూలు పోలీసులు కలిసి కౌన్సిలింగ్ , ట్రీట్మెంట్ చేయించారు. యువకులు సత్ ప్రవర్తన మార్గంలో నడుచుకునే విధంగా కౌన్సిలింగ్ చేసారు. గంజాయి సేవిస్తూ ఉండడం పై ఆ పిల్లల తల్లిదండ్రులు 1972కి సమాచారం అందించారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి సేవిస్తున్నట్టు తెలిస్తే ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 నెంబర్ కు సమాచారం అందించాలని కర్నూలు పోలీసులు తెలిపారు. విక్రయించిన, సేవించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కొన్ని హాట్ స్పాట్స్ ను గుర్తించి 200 వరకు కర్నూలు లోని మెడికల్ కళాశాలలు , ఇంజనీరింగ్ కళాశాలలు, విద్యా సంస్థలు, డిగ్రీ , ఇంటర్మీడియట్ కళాశాలలో ఈగల్ టీం, కర్నూలు పోలీసులు కలిసి డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలులో 500 మందితో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత యొక్క ఆరోగ్యానికి కలిగే నష్టాలను గురించి, భవిష్యత్తులో ఏవిధంగా వారి జీవితాలు పాడవుతాయనే అంశంపై , తల్లిదండ్రులు కష్టపడి చదివించి గొప్పవాళ్ళను చేయాలనుకున్న ఆశలు అడియాశలవుతున్నాయని, వాటి బారిన పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఎస్ఐ సుజన్ కుమార్ , ఈగల్ టీం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించకుంటే నో పెట్రోల్

కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్



కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఉత్తర్వులు మేరకు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు డిసెంబర్ 30 నుండి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి కర్నూలు ట్రాఫిక్ పోలీసులు 'నో హెల్మెట్-నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేయాలని,హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు" అనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. ఇది రోడ్డు భద్రతను పెంచడానికి, హెల్మెట్ వాడకాన్ని ప్రోత్సహించడానికి , ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోకుండా నివారించడానికి ఉద్దేశించబడింది, పెట్రోల్ బంకులు హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోయడం నిలిపివేయాలని కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీను తెలిపారు.

డాక్టర్ కె వి సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కాలేజీలో అభినందన సభ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డాక్టర్ కెవి సుబ్బారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నంద్యాల పట్టణంలోని ఇఎస్‌సి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి జిల్లా రీజనల్ 28వ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో కెవిఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల బాలికలు వాలీబాల్, కోకో, 100 మీటర్స్ పరుగు పందెం, లాంగ్ జంప్‌లలో మొదటి స్థానం, షటిల్, చెస్ రెండవ స్థానం, 4ఐ 100, త్రిపుల్ జంప్ మూడవ స్థానం, బాలురు డిస్కస్‌త్రో, షటిల్ సింగిల్స్ మొదటి స్థానం, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ రెండవ స్థానం, కబడ్డీ, షటిల్ డబుల్, టేబుల్ టెన్నిస్ డబల్, 4ఐ100 షార్ట్ పుట్ నందు మూడవ స్థానం నిలిచారు. విజేతలను కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ కెవి సుబ్బారెడ్డి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తూ మంచి క్రమశిక్షణ నడవడికను కలిగి ఉండి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ విజయ లక్ష్మమ్మ విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టిజి. భరత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలందరూ క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఆయన క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగరోజన్నారు. ప్రేమ, శాంతి, దయాగుణాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహనీయుడు 'ఏసుక్రీస్తు' అని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, దయాగుణాన్ని కలిగి ఉండాలన్నారు

నారాయణలో సెమీ-క్రిస్మస్

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని మాధవనగర్‌లో బుధవారం నాడు నారాయణ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షత వహించారు. స్కూల్ ఎజిఎం అన్వర్ బాష పాల్గొన్నారు. క్యాండిల్ వెలిగించి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.

ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ రిటైర్డ్ జెడి డాక్టర్ వై.విద్యాశంకర్ పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని స్థానిక ఏ క్యాంపులో ఉన్న ఉద్యాన భవన్లో ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ నోడల్ ఏజెన్సీ, రాష్ట్రంలో ఉద్యాన శాఖ రాష్ట్ర ఉద్యాన మిషన్ నిర్వహణ బాధ్యతలు వహిస్తుందని తెలిపారు. క్లస్టర్లు అంతర్జాతీయంగా పోటీపడేలా మూడు దశల్లో అభివృద్ధి చందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నంద్యాల జిల్లాల ఉద్యాన అధికారులు ఏ. రాజాకృష్ణారెడ్డి, యు. నాగరాజు, నాబార్డ్ ఏజీఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టియుసి ధ్యేయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టియుసి ధ్యేయమని జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న పేర్కొన్నారు. బుధవారం ఐఎన్‌టియుసి కార్యాలయంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వీధి లైట్లు వేసే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కార్మికుల సమావేశం జరిగింది. సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ అధ్యక్షత వహించారు.

త్యాగమూర్తి

మంచు కురిసే చలి రాత్రిలో,
పేద గొర్రెల కాపరులు
అధికార కబంధ హస్తాల్లో, కర్కశ
పాదాల క్రింద నలిగి పోతూ, కుమిలి పోతూ,
ఇంకెంత కాలం యీ కష్టాలు, కడగండ్లు
మమ్మల్ని రక్షించే నాయకుడు
ఎక్కడ భగవాన్, ఎక్కడ
అని అనుకుంటుండగా
ఆ రాత్రి నెగడు మంటల్లో గుండె మంటలను జత చేసి
చలి కాచుకుంటూ ఉండగా
వెలుగు పుంజం లో దివి నుండి
భువి కి దిగివచ్చిన దేవ దూత
రక్షకుడు మీ కోసం ఉదయించాడనే శుభ వార్తను పలికాడు
ప్ర ప్రథమంగా ఆ సర్వేశ్వరుడు
యీ దీనులకు, పామరులకు
బలహీనులకే తన జన్మ వార్త పంపాడు
తనకిష్టమైన జనం ఇలాటి కష్ట జీవులు
అమాయకులని చెప్పకనే చెప్పాడు
రాజ్యాలేలే చక్రవర్తులు, ధనవంతులు,
బలవంతులకు కాదు
మోసాలు, ద్వేషాలు కుహనా రాజకీయాలు
కబ్జాలు, కుంభకోణాలు ఎరుగని పసి
మనస్కులు, నిష్కపటు లు,
నిర్మల హృదయులు ఆ గొర్రెల కాపరులు
అందుకే ఆ సర్వాంతర్యామి యీ
సువర్తమానాన్ని తొలుత వీరికే తెలియ జేసాడు
అప్పుడూ ఇప్పుడూ, ఎప్పుడూ ఆ
దేవదేవుడు అణగారిన వర్గాలకోసం, పేద ప్రజల
కోసంపుట్టిన కరుణా మయుడే
అందుకే పేద వాడిగా జన్మించి
పేదవాడి గా జీవించి, ప్రజల కోసం
మరణించిన త్యాగ మూర్తి యేసు క్రీస్తు
యిది చరిత్ర పలికిన సత్యం

-డాక్టర్ బివి. స్వరూప్ సిన్హా ప్రిన్సిపల్

భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక క్యాంపులు

- తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని భూసమస్యల పరిష్కారానికి ఈనెల 26 నుంచి 31 వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక రెవెన్యూ క్యాంపులను నిర్వహిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ కోరారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ క్యాంపుల్లో చుక్కల భూములు,

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్

నిషేధిత జాబితాలో ఉండి రిజిస్ట్రేషన్ కాకుండా ఉన్న భూములు, అడంగల్‌లో ప్రభుత్వ భూములుగా నమోదయి ఉన్న పట్టా భూములకు సంబంధించిన సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. 26న రామదుర్గం, నగరడోన, తిమ్మాపురం, 27న గుమ్మనూరు, కాజీపురం, దౌల్తాపురం, నంచర్ల, 29న బెల్డోన, కుందనగుర్తి, బంటనహాల్, 30న ఏరూరు, డేగలహాల్, 31న చిప్పగిరి, నేమకల్లు గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధిలో విచారించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించి సంబంధిత రైతులకు వివరణాత్మక సమాధానం లేదా తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. ఆర్ఐ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ వీరేష్ పాల్గొన్నారు. **నందవరం** తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడారు. భూసమస్యల పరిష్కారానికి ఈనెల 26 నుంచి 31 వరకు తమ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న వివిధ రకాల భూసమస్యలను తమ దృష్టికి తేవాలని కోరారు. **హొలహర్వి** తహశీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడారు. భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు జారీ చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. **గోనెగండ్ల** తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపులను నిర్వహించనున్నట్లు తహశీల్దార్ పి.రాజేశ్వరి తెలిపారు. 26న అల్వాల, బి.అగ్రహారం, బైలుప్పల, కులుమాల, 27న నేరుడుప్పల, పెద్దమర్రివీడు, ఐరన్‌బండ, వేముగోడు, 29న హెచ్.కైరవాడి, కున్నూరు, తిప్పనూరు, 30న పెద్ద నేలటూరు, గంజిహళ్లి, ఎస్.లింగందిన్నె, 31న ఎర్రబాడు, గోనెగండ్ల గ్రామాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు.

శ్రీనివాసులు

లక్ష్మీనారాయణ

రాజేశ్వరి

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక క్యాంపులు

-కోడుమూరు తహశీల్దార్ నాగరాజు

ప్రజాశక్తి -కోడుమూరు

మండలంలోని అపరిష్కృత భూ రికార్డుల సమస్యల పరిష్కారానికి ఈనెల 26 నుంచి 31 వరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్టు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులలో చుక్కల భూములు, నిషేధిత జాబితాలో ఉండి రిజిస్ట్రేషన్ కాకుండా ఉన్న భూములు , అడంగల్ లో ప్రభుత్వ భూములుగా నమోదయి ఉన్న పట్టా భూములకు సంబంధించిన సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. పాలకుర్తి, వర్కూరు గ్రామాలలో ఈనెల 26న , ఆమడగుంట్ల, అనుగొండ గ్రామాలలో 27న ముడుమలగుర్తి, ఎర్రదొడ్డి గ్రామాలలో 29న గోరంట్ల, లద్దగిరి గ్రామాలలో 30న, ప్యాలకుర్తి, కోడుమూరు గ్రామాలలో 31న క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈ క్యాంపులలో తహశీల్దారు, సంబంధిత సిబ్బంది పూర్తిస్థాయిలో పాల్గొని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధి లో విచారించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించి సంబంధిత రైతులకు వివరణాత్మక సమాధానం లేదా తగు ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు.కోడుమూరు మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చుక్కల భూములు, నిషేధిత జాబితాలో భూములను తొలగింపు, అడంగల్ సవరణల కొరకు మండలంలోని గ్రామాల ప్రజలకు కేటాయించిన తేదీలలో గ్రామాల వారిగా అర్జీలు సమర్పించి తగిన రసీదు పొందాలన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని అశోక్ నగర్‌కు చెందిన ఆఫ్సర్‌బాష కోరారు. కర్నూలు నగరంలోని మార్కెట్ యార్డులో ఏజెంటుగా పనిచేస్తున్న అన్వర్ బాష చిట్టీలు నిర్వహిస్తున్నాడు. సిరాజ్ అనే వ్యక్తికి తాను చెల్లించాల్సిన అప్పును చెల్లిస్తానని హామీ ఇచ్చి కొంత మొత్తాన్ని చెల్లిస్తూ వస్తున్నానన్నారు. కాగా మంగళవారం రాత్రి 8:30 సమయంలో మార్కెట్ యార్డులో సిరాజ్ మరికొంతమందితో కలిసి మూకుమ్మడిగా తనపై దాడికి తెగబడ్డారన్నారు. ఈ దాడిలో తనకు తీవ్రంగా గాయపడడమే కాకుండా కుడి చేయి విరిగిందన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

జిల్లా టిడిపి కార్యదర్శిగా గూడూరు పద్మావతి

ప్రజాశక్తి-మద్దికేర

కర్నూలు జిల్లా టిడిపి కార్యదర్శిగా గూడూరు పద్మావతిని ఎంపిక చేసినట్లు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా గూడూరు పద్మావతి విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే కెఈ శ్యాం బాబుకు పెద్దాయన మాజీ డిప్యూటీ సీఎం, కెయి కృష్ణమూర్తి కుటుంబానికి, మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ,స్థాయి నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కెయి, శ్యాం బాబుకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

మహిళలకు స్వేటర్ల పంపిణీ

శకుంతల రాయలసీమ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాయలసీమ మహిళా సంఘ్ నిర్వహిస్తున్న అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న నిరాశ్రయుల మహిళా వసతి గృహంలో కుటుంబ సభ్యులతో వచ్చి కళావతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. నిరాశ్రయుల మధ్య కేక్ కట్ చేసి అక్కడ ఉన్న నిరాశ్రయులకు స్వేటర్స్ పంపిణీ చేశారు వసతి గ హ నిర్వాహకురాలు శకుంతల మాట్లాడుతూ కళావతి పుట్టినరోజు వేడుకలు నిరాశ్రయుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి వారి మధ్య నా పుట్టినరోజు చేసుకోవడం నాకు చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నంద్యాల లక్ష్మ, సోమ సుందరం, సుధాకర్,రాజు, శైలజ పాల్గొన్నారు



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

'పెరియార్ రామస్వామి జీవితం ఆదర్శం'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పెరియార్ రామస్వామి జీవితం నేటి యువతకు ఆదర్శమని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవ సహాయం తెలిపారు. బుధవారం పెరియార్ రామస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'అణచి వేత ఏ స్థితిలో ఉన్నా అది నా శత్రువు' అని ఆయన ప్రకటించారని తెలిపారు. కెవిపిఎస్ మండల అధ్యక్షులు చెన్నప్ప, కార్యదర్శి తిమ్మన్న, చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల ఆంథోని, కెవిపిఎస్ నాయకులు గుంటప్ప, సుమాల రాజు, గర్జి ప్రసాద్, జి.చంద్ర, గంగన్న, భగవంత్ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయానికి విరాళం

కాలనీ వాసులకు విరాళం అందజేస్తున్న మురళీమోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని 1వ వార్డులో వెలసిన పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారు. బుధవారం వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి విరాళాన్ని కాలనీవాసులకు అందజేశారు. కాలనీవాసులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ జడ్‌పిటిసి దళవాయి మంగమ్మ, కాంట్రాక్టు నాగరాజు, కొరివి నాగరాజు, గానిగి వీరాస్వామి, బాపురం అంజనేయులు, సూరపోగు అంజనేయులు, ఎరుకల ముఖేష్, హోళగుంద వెంకటేష్, కపటి భీమయ్య, సాతనూరు నరసప్ప, హరి, పెండేకంటి నరసప్ప, సాతనూరు తిమ్మరాజు, మదిరే వెంకటేష్, హెబ్బటం తాయన్న, జడలగేరి వీరేష్, తాయన్న పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌కు ఎస్ఎఫ్ఐ అభినందనలు

ప్రజాశక్తి - ఆదోని

అభినందనలు తెలుపుతున్న నాయకులు

ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌కు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు మొక్క అందజేసి బుధవారం అభినందనలు తెలిపారు. శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ... కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్ శాలువాతో ప్రిన్సిపల్‌కు సన్మానం చేశారు.

వసతి గృహాలను పరిశీలిస్తున్న దేవదాయ శాఖ కమిషనర్, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు

దేవస్థానం వసతి గృహాల సముదాయంలో...
అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

దేవస్థానం వసతి గృహాల సముదాయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ పేర్కొన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ బుధవారం రెండో రోజు పరిశీలనలో భాగంగా శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో దేవస్థానం నిర్మించిన సిబ్బంది వసతి గృహాలను దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ వసతి గృహ సముదాయాల్లో త్వరితగతిన అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కోసం తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. అంతర్గత రహదారులతోపాటు గృహ సముదాయంలో తగినన్ని వీధిలైట్లను ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాల పరిసరాల్లో పచ్చదనం కోసం మొక్కలను నాటాలని ఆదేశించారు. ముఖ్యంగా కదంబం, బాదం, వేప మొదలైన చెట్లను నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. వసతి గృహాల సముదాయం వద్ద చిన్న ఆలయాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. మొత్తం 3 నమూనాలలో అనగా 1బి హెచ్‌కె స్మాల్, 1బి.హెచ్‌కె బిగ్, 2బి.హెచ్‌కె బిగ్ పేర్లతో వీటిని దేవస్థానం నిర్మించింది. 1-బిహెచ్‌కె స్మాల్‌లో 108 గృహాలు, 1-బి. హెచ్‌కె బిగ్‌లో 108 గృహాలు, 2 బిహెచ్‌కెలో 81 గృహాలుగా మొత్తం 297 గృహాలు నిర్మించారు. అభివృద్ధి పనుల పరిశీలనలో దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు జివిఆర్ శేఖర్, దేవాదాయశాఖ స్థపతి పి. పరమేశ్వరప్ప, దేవదాయశాఖ శిల్పవిభాగపు సలహదారు ఎస్. సుందర్‌రాజన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

సమాజం పట్ల అవగాహన పెంచాలి

- చెడు వ్యసనాల నుంచి యువతను కాపాడాలి- ఫిబ్రవరి 17,18న జరిగే బాలోత్సవాలను విజయవంతం చేద్దాం
- నంది బాలోత్సవం నిర్వహణ ఆహ్వాన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

యువతలో రాను రాను సమాజం పట్ల అవగాహన తగ్గిపోయి, వివిధ రకాల రుగ్మతలకు గురై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో 17, 18 తేదీల్లో నిర్వహించే నంది బాలోత్సవం తృతీయ పిల్లల పండగ సందర్భంగా బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియాంలో నంది బాలోత్సవం నిర్వహణ ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి నంది విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డి. మౌలాలి అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.వి.ప్రసాద్, జాన విజ్ఞాన కేంద్రం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ కౌన్సిలర్, న్యాయవాది బి. శంకరయ్య, నంది బాలోత్సవం నాయకులు గురుస్వామి తదితరులు మాట్లాడారు. నేటి సమాజంలో యువత పెడ ధోరణులకు గురౌతున్నారని, డ్రగ్స్, గంజాయి, చెడు వ్యసనాల నుండి యువతను కాపాడాలన్నారు. వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కంటే చెడుకే ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారన్నారు. విద్యార్థుల్లో సామజిక చైతన్యాన్ని నింపడం కోసమే ప్రతి ఏటా నంది బాలోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి నెలలో జరిగే బాలోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నంది బాలోత్సవం నిర్వహణకు ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులుగా మధు, చిన్న పిల్లల ఆస్పత్రి అధినేత డాక్టర్ రాకేష్ రెడ్డి, అధ్యక్షులుగా ఇండస్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డి. క్రాంతి చైతన్య, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. గురుస్వామిని ఎన్నుకున్నారు. అలాగే కార్యనిర్వాహన కార్యదర్శిగా డి. మౌలాలి, కోశాధికారిగా మోడల్ స్కూల్ అధ్యాపకులు కిరణ్, గౌరవ సలహాదారులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా.ఆర్.వెంకట రమణ, జిల్లా విద్యా శాఖాధికారి పి.జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, న్యాయవాది బి. శంకరయ్య, నంది విజ్ఞాన కేంద్రం నాయకులు బి.రామరాజును ఎన్నుకున్నారు. అలాగే చీఫ్ ప్యాట్రన్స్ గా ఇండస్ ఆసుపత్రి ప్రముఖ కార్డియాలాజిస్ట్‌లు డాక్టర్ జహంగీర్, డాక్టర్ మురళీకృష్ణలు, ఇఎన్‌టి స్పెషలిస్ట్‌లు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ దుర్గా ప్రసాద్, పి.వి ప్రసాద్, గోపాల్, ఎస్. నరసింహ రెడ్డి, ప్రయివేట్ పాఠశాల యాజమాన్యల సంఘం నాయకులు భాస్కర్, దండే భాస్కర్ లతోపాటు మరో 10 మందిని ఎన్నుకన్నారు. ప్యాట్రన్స్‌గా 16 మందిని, ఆఫీస్ బేరర్స్ గా 20 మందిని గౌరవ సభ్యులుగా 10 మందిని ఆహ్వాన సంఘంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్, సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కెఎండి గౌస్, వెంకట లింగం, ప్రయివేట్ పాఠశాల యాజమాన్యల సంఘం నాయకులు భాస్కర్, యుటిఎఫ్ జిల్లా నాయకులు అరవింద్, నరసింహ రెడ్డి, ఏపీ డబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు మాదాల శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి నాయకులు సుధాకర్, చిన్న బాలహుస్సేన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి.ప్రసాద్

రాష్ట్ర ప్రజలకు మంత్రి బీసీ క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్ర ప్రజలకు ఆర్అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జీవితం ఆదర్శప్రాయమని, ఆయన మార్గం అనుసరణీయమన్నారు. ఏసు క్రీస్తు బోధనలు మంచి మార్గాన్ని, శాంతియుత సమాజాన్ని అందిస్తాయని తెలిపారు. ఆ కరుణామయుడు చూపిన మార్గం నేటి సమాజానికి అవసరమని తెలిపారు. ప్రేమ, త్యాగం, సహనం, ఓర్పు, క్షమా గుణం, సోదర భావం, స్నేహ గుణం క్రీస్తు అందించిన గొప్ప మార్గాలని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత కల్పిస్తుందని, చంద్రబాబు నాయకత్వంలో మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

- శ్రీనంది జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఒక్కటేనని కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన భార్గవికి బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. శ్రీనంది జూనియర్ కళాశాల విద్యార్థి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయమన్నారు. తమ కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న గోపాల ఆచారి తన కుమార్తెను ఉపాధ్యాయురాలుగా చూడాలని ఉద్దేశంతో చదివించారని గుర్తు చేశారు. ఆమె పట్టుదలతో చదివి ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సంపాదించి తరువాత నాగ సత్యనారాయణ టిటిసి కళాశాలలో టీచర్ ట్రైనింగ్ కోర్స్‌లో ఉత్తీర్ణత సాధించిందని తెలిపారు. అలాగే టెట్‌లో ఉత్తమ మార్కులు సంపాదించి నేడు ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం సంతోషమన్నారు. తమ కళాశాలలో చదువుకొని భార్గవి ఉన్నత స్థానానికి చేరుకోవడం గర్వకారణమని ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



భార్గవిని అభినందిస్తున్న యాజమాన్యం, అధ్యాపక బృందం

కడుపు నింపని కులవృత్తి

- వెదురు తయారీ వస్తువులకు తగ్గిన గిరాకీ - ప్లాస్టిక్ వస్తువులకు గిరాకీ - వృత్తిని వీడుతున్న ఎరుకలి కులస్తులు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

కులవృత్తికి సాటి లేదురా గువ్వల చెన్న అనే నానుడి ఎరుకలి చేతి వృత్తుల పాలిట శాపంగా మారింది. మారుతున్న పరిస్థితుల్లో ఎన్ని బుట్టలు, గంపలు అల్లిన మూడు పూటలా తిండి దొరకని పరిస్థితి నెలకొందని వృత్తిదారులు వాపోతున్నారు. ఎరుకలి కులస్తులు రోజంతా పొరకలు, నులకతాళ్లు, గంపలు తయారుచేసిన పూట గడవక అవస్థలు పడుతున్నారు. ప్లాస్టిక్ వస్తువులు రావడంతో వెదురుతో తయారుచేసిన గంపలకు, నులక తాళ్ళకు, ఈత ఆకులతో తయారుచేసిన పొరకలకు గిరాకి పూర్తిగా పడిపోయింది. కోయిలకుంట్ల మండలంలోని ఉప్పలూరు కోవెలకుంట్ల గ్రామాలలో ఎరుకలి కులస్తులు చేతివృత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ఉప్పలూరు గ్రామంలో 15 కుటుంబాలు, కోవెలకుంట్లలో 30 కుటుంబాలు కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్నాయి. గతంలో గంపలు, పొరకలు నులకతాళ్ళు తయారు చేసేందుకు ముడి సరుకు అహోబిలం నుంచి తెచ్చుకునేవారు. ప్రస్తుతం ముడిసరుకు కలబంద, ఈతాకు అనంతపురం వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాటి రవాణాకు మనిషికి సగటున రూ.300 నుండి రూ.400 వరకు ఖర్చు అవుతుంది. గంపల తయారీకి అవసరమయ్యే వెదురు బొంగులను అహోబిలం నుండి తెచ్చుకుంటున్నారు. ఒక్కో వెదురు బొంగు రూ.150 పడుతుంది. వెదురు బొంగులతో తడికలు గంపలు, గూడలు తయారు చేస్తున్నారు. చిన్నగంప రూ.100, గూడను రూ.350 విక్రయిస్తున్నారు. తయారు చేసిన వాటిని కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, నంద్యాల ప్రాంతాల్లో జరిగే సంతలకు వెళ్లి విక్రయిస్తున్నారు. అయితే ఈతాకు పొరకలకు ఆదరణ తగ్గిపోయిందని, నైలాన్ పొరకలను వాడుతున్నారని అంటున్నారు. వచ్చే ఈ చిన్నపాటి ఆదాయంతో పిల్లలను చదివించుకోలేక పోతున్నామని చెబుతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తితే జబ్బు నయం చేయించుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వృత్తిదారులు వాపోతున్నారు.

సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

- లింగన్న, ఉప్పలూరు గ్రామస్తుడు

బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తే కులవృత్తిని అభివృద్ధి చేసుకుంటాము. గ్రామంలో చాలా మంది ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. సబ్సిడీ రుణాలు ఇస్తే కొంతైనా పైకి వస్తామన్నారు. ఎస్సీలకు రుణాలు ఎలా ఇస్తారో తమకు అలాగే రుణాలు ఇస్తే మేము చేతివృత్తులను అభివృద్ధి చేసుకొని మెరుగైన జీవితాన్ని గడుపుతామని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఫారెస్ట్ ఆంక్షలు ఎత్తివేయాలి

- సిఎం చంద్రబాబు నాయుడును కోరిన ఎమ్మెల్యే అఖిలప్రియ



సిఎంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వెదురు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చెంచులపై ఫారెస్ట్ అధికారులు విధించిన ఆంక్షలు బాధాకరమైనవని, ఈ సమస్యను పరిష్కరించాలని రెండు రోజులుగా చేస్తున్న నిరసన నేపథ్యంలో సీఎం చంద్రబాబును సిఎం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం కలిసి వారి ఆవేదనను వివరించారు. ఈ అంశంపై సిఎం వెంటనే స్పందించి సంబంధిత ఫారెస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ సమస్యకు పరిష్కారం చూపించి చెంచులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటానని భరోసా ఇస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

గౌరు చరితను కలిసిన నాయకులు

జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పాములపాడు

టిడిపి జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన గౌరు చరితారెడ్డిని మండలంలోని, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచి, టిడిపి మండల నాయకుడు జి.హరి ప్రసాద్ యాదవ్ బుధవారం కలిసి పుష్పగుచ్ఛం చేతికి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి, పాణ్యం నియోజవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి టిడిపి అభివృద్ధి కోసం తమ నియోజకవర్గాలలోనే కాకుండా జిల్లాలో కూడా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క నాయకుడిని, కార్యకర్తలను స్నేహపూర్వకంగా కలుపుకొని ముందడుగు వేసే మంచి గుణము ఆ కుటుంబానిదని అన్నారు. ఏ నాయకుడు గానీ, ఏ కార్యకర్తగాని కష్టాల్లో ఉంటే మేమున్నామని మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చే కుటుంబం వారిదని అన్నారు. వారు చేసిన సేవలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. చరితను కలిసిన వారిలో మండల టిడిపి సీనియర్ నాయకులు హరినాధ రెడ్డి, శివ శంకర్ స్వామి, భాస్కర్ రెడ్డి ఉన్నారు.

విద్యుత్ స్తంభాలు వేశారు.. తీగలు మరిచారు

- కాలనీ వాసులతో కలిసి సిపిఎం నిరసన

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని వీరభద్ర కాలనీలో విద్యుత్ స్తంభాలు వేసి ఐదేళ్లు అవుతున్నా.. తీగలు లాగడంలో విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదం అంచుల్లో కాలనీవాసులు ఉన్నారని కాలనీ వాసులతో కలిసి సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ. రణధీర్, శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్‌లు బుధవారం నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ వీరభద్ర కాలనీ ప్రజలు ఇంటికి కొంత డబ్బులు వసూలు చేసుకుని ఐరన్ ఫోల్ వేసుకున్నారని తెలిపారు. ఆ స్తంభానికి 27 కనెక్షన్లు ఉండటంతో చిన్నపాటి వర్షానికి షార్ట్ సర్క్యూట్ వస్తుందన్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో సిపిఎం వెంగల్ రెడ్డినగర్ శాఖ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి శిలా విగ్రహాలుగా ఉన్న కరెంటు స్తంభాల దగ్గర నిరసన చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ తీగలను స్తంభాలకు అమర్చాలని విద్యుత్ అధికారులకు కాలనీవాసులు చెబుతున్న సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. విద్యుత్ అధికారులు స్పందించకుంటే కాలనీ వాసులకు సొంతంగా వేసుకున్న ఐరన్ పోల్ దగ్గర పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. విద్యుత్ అధికారులు ఐదేళ్ల కిందట చేసిన కరెంటు స్తంభాలకు విద్యుత్ తీగల సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అనునిత్యం కాలనీవాసులు అవసరాల నిమిత్తం తిరుగుతున్న ప్రదేశాల్లో విద్యుత్ తీగలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. కాలనీవాసులు తిరుగుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని ఎడల కాలనీ వాసులతో కలిసి సమస్య పరిష్కారం అయ్యే వరకు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, షాకీర్, కాలనీవాసులు ముర్తుజా, సర్దార్, జాకీర్, వలి, మాబాష, రజియా, ముర్తు జాబి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లు ఉంటేనే వినియోగదారులకు రక్షణ

- ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ వి. చిట్టెమ్మ

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టెమ్మ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

కొన్న వస్తువులకు సంబంధించి బిల్లు ఉంటేనే వినియోగదారులకు రక్షణ ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిట్టెమ్మ, వైస్ ప్రిన్సిపల్ రవి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం అధ్యాపకులు డాక్టర్ పరిమళాదేవి, కమలాకర్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు బిల్లును తీసుకోవాలని అప్పుడే నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

కల్తీ వస్తువులతో మోసపోకండి

- కల్తీకి అడ్డుకట్ట వినియోగదారుల చైతన్యం
- వినియోగదారులకు అవగాహన అవసరం
- జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వస్తువులను కొనుగోలు చేసి మోసపోవద్దని, ప్రతి వస్తువు పట్ల వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తెలిపారు. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులు వస్తువులను ముందుగా పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. కాలం చెల్లిన వస్తువులను, తినుబండరాళ్లను ఎవరైనా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే ప్రశ్నించాలన్నారు. వాటిని విక్రయించే దుకాణ యజమానులు బయపడుతారని, లేకుంటే యథావిధిగా అమ్మకాలు కొనసాగిస్తారని తెలిపారు. మార్కెట్‌లో కల్తీని అరికట్టాలంటే వినియోగదారులు చైతన్యం కావాలన్నారు. వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు వాటిని పరిశీలించి వాటి కొలతలు, తుకాలు సక్రమంగా ఉన్నాయా లేదా చూడాలన్నారు. ప్రతి వస్తువు తక్కువకు అమ్ముతున్నారంటే వాటిని చెక్ చేసుకోవాలని జెసి అన్నారు. లూజ్ ప్యాకెట్లలో వస్తువులు అమ్ముతున్నారంటే వాటిలో కల్తీ జరుగుతున్నట్లు గుర్తించాలన్నారు. కల్తీని గుర్తించకుంటే అలాంటి వాటిని కొనుగోలు చేస్తే మోస పోవడంతోపాటు ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జె.రవిబాబు, ఫుడ్‌సేఫ్టీ అధికారి ఒ. వెంకటరాముడు, లీగల్ మెట్రలాజీ జిల్లా అధికారి జిలాని పాల్గొన్నారు. అనంతరం వినియోదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు జెసి ప్రశంస పత్రాలు అందజేశారు.

విజేతలకు జెసి ప్రశంసా పత్రాలు

ఆళ్లగడ్డ

చాగలమర్రి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నంద్యాల జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ నుండి ఆళ్లగడ్డ నియోజకవర్గం వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు విజయ్ కుమార్ బుధవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. నంద్యాలలో జరిగిన ఉత్సవాల్లో భాగంగా విజయ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విజయ్ మాట్లాడుతూ వినియోదారుల హక్కులు బాధ్యతలు గురించి అవగాహన కల్పించినందుకు ప్రశంస పత్రం లభించిందన్నారు. **చాగలమర్రి :** మండలంలోని చిన్నవంగలి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని శ్రీలక్ష్మి జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు బుధవారం తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల కేఎన్ఎం మున్సిపల్ హైస్కూల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో తెలుగు మీడియం విభాగంలో విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాలలో టాపర్గా నిలిచిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో జెసి కె. కార్తీక్ చేతుల మీదుగా రూ.5వేల నగదు, ప్రశంసా పత్రాన్ని, డిఇఒ పి జనార్దన్‌రెడ్డి షీల్డ్‌ను అందజేశారు. విద్యార్థినిని, గైడ్ టీచర్ నాగేంద్రకుమార్‌లను పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ప్రసాదరావు, సుబ్బారెడ్డి, హరిబాబు, పిడి శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, వైదేహి, సౌజన్యలు అభినందించారు.

30న సర్వసభ్య సమావేశం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - గోస్పాడు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30న ఎంపిపి సత్తెనపల్లి ఆర్థర్ సైమన్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ షేక్ అమానుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఆయా శాఖల సంబంధిత మండల అధికారులు అందరూ వారి వారి శాఖల ప్రగతి నివేదికలను సభాముఖంగా తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తప్పనిసరిగా హాజరు కావాలని, సర్వసభ్య సమావేశానికి హాజరు కానీ గ్రామ, మండల స్థాయి అధికారుల వివరాలను రాతపూర్వకంగా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. మహిళా సర్పంచులు, ఎంపిటిసిల స్థానాలలో వారి వారి భర్తలు, కుటుంబీకులు ఎట్టి పరిస్థితుల్లో సమావేశానికి రావొద్దని తెలిపారు.

వైసిపి కార్యకర్త తల్లి మృతి


నివాళులర్పిస్తున్న వైసిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త కోడూరు నరసింహ తల్లి కోడూరు మాదక్క అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మండల వైసిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి మెట్టుపల్ల గ్రామానికి చేరుకొని మాదక్క మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు మూరం నర్సిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కోనాపురం జగదీష్, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

తొలగిన విద్యార్థుల ఇబ్బందులు

గ్రావెల్‌ను తొలించిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

పాఠశాల విద్యార్థుల ఇబ్బందులు టిడిపి నాయకులు సిరిపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తొలగించారు. బుధవారం ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ వేయించి సమస్యను పరిష్కరించారు. కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెద్ద వెంతుర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నీళ్ల నిలవకుండా సర్పంచు సిరిపి రెడ్డి లక్ష్మీదేవి కుమారుడు టిడిపి నాయకులు సిరిపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి పాఠశాల ఆవరణంలో మట్టిని తోలించారు. పాఠశాల విద్యార్థుల ఇబ్బందులు చూసి తన సొంత నిధులతో ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ వేయించి సమస్యను పరిష్కరించారు. ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

సావిత్రి బాయ్ పూలే, షేక్ ఫాతిమాల.. జయంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బేతంచర్ల

చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే, షేక్ ఫాతిమాల జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, రాష్ట్ర నాయకులు నాగ సురేంద్ర అన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే, షేక్ ఫాతిమా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలసి కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు భాను, బాలక్రిష్ణ నాయక్, సులోచన, కాజబి పాల్గొన్నారు.

శ్రీశైలంలో పరివార పూజలు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైల పుణ్యక్షేత్రంలో పరివార పూజల్లో భాగంగా పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్లకు బుధవారం లక్ష కుంకుమార్చన, ఆలయ ప్రాంగణంలోని జ్వాల వీరభద్రస్వామికి, సాక్షి గణపతికి విశేష అభిషేకాలు, ఊయల సేవ, పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు పరోక్ష సేవలో పాల్గొనే అవకాశం కల్పించారు. మొత్తం 41 మంది భక్తులు పరోక్ష సేవలో కుంకుమార్చనను జరిపించుకుంటారు. ఇందులో తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ తదిత ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలు నిర్వహించారు. అలాగే సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని జ్వాల వీరభద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు.

ఎరువుల దుకాణాలను ఎఒ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని అన్ని ఎరువుల దుకాణాలను ఎఒ కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల బ్యాలెన్స్ వివరాలు, విధిగా స్టాక్ నిర్వహణ రికార్డును మెయింటెన్ చేస్తున్నారా, రైతులు కొన్న ఎరువులకు బిల్లులు అందజేస్తున్నారా లేదా అని పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా ఏసీఎస్ఆర్ ఫర్టిలైజర్ షాపులో 33 టన్నుల యూరియాను అమ్మకుండా నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఫర్టిలైజర్ దుకాణాల వారు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. రైతులకు తప్పకుండా బిల్లు వేసి ఇవ్వాలనే నిబంధనను పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

సచివాలయ సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయపాలన పాటించాలని సచివాలయాల డీప్యూటీ ఎంపిడిఒ కెపిఆర్ శర్మ సూచించారు. మండలంలోని శివపురం, గుమ్మడాపురం సచివాలయాలను ఆయన బుధవారం తనిఖీ చేసి మాట్లాడారు. సిబ్బంది విధులకు సూచించిన సమయానికి హాజరు కావాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కౌసల్యం, కేవైసీ అప్డేట్, జనరల్ ఈకేవైసీ, వాట్సప్ గవర్నేన్స్, ఇతర అన్ని సర్వేలను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలన్నారు. బైమెట్రిక్ అటెండెన్స్ కేటాయించిన సమయంలోగా వేయాలని, ప్రజలకు తప్పకుండా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎవ్వరైనా ప్రజలకు అందుబాటులో లేకపోయినా, ప్రజల నుంచి ఫిర్యాదులొచ్చినా వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని సచివాలయ సిబ్బందికి సూచించారు.

ఫోటో తనిఖీ చేస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ

మున్సిపాల్టీ బడ్జెట్ అంచనా రూ.42.97 కోట్లు

- బడ్జెట్‌ను ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూర్ మున్సిపాలిటీ 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలు రూ.42 కోట్లు, 97లక్షలు, 63వేలా, 500లను అధికారులు సమావేశంలో ప్రవేశపెట్టారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా అధ్యక్షతన స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో బడ్జెట్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. బడ్జెట్‌ను అధికారులు ప్రవేశ పెట్టారు. ప్రధానంగా ప్రారంభ నిల్వ రూ.12.51.23.500 కాగా సాధారణ జమలు రూ.9,83,40వేలు, మూలధనం జమలు రూ.20.63కోట్లు ఉన్నాయి. మొత్తం జమలు రూ.42,97,63,500 కోట్లను బడ్జెట్ పద్దుల్లో చూపించారు. ఇందులో సాధారణ ఖర్చు కింద రూ.9.2,130 కోట్లు, మూలధనం ఖర్చులు రూ.15.4,770 కోట్లు. మొత్తం ఖర్చులు రూ.24.69కోట్లుగా అధికారులు తెలిపారు. ముగింపు నిల్వ రూ.18.28,63,500కోట్లుగా వివరించారు. ఈ బడ్జెట్‌ను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వివిధ పనులకు సంబంధించిన తొమ్మిది అజెండాలను సమావేశంలో వివరించగా వీటిని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రధానంగా ఆత్మకూరు పట్టణంలోని రహమత్ నగర్ కాలనీలో రూ.100.00 లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించారు. ఈ అజెండాకు సభ్యులు ఆమోదించారు. వివిధ పనులకు సంబంధించిన టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లకు పనులు అప్పగించేందుకు ఏడు అంశాలపై ఉన్న అజెండాను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అదేవిధంగా 2025 15వ ఆర్థిక సంఘం నిధులు, మొదటి విడత నిధుల కింద దాదాపు రూ.75 లక్షలా 69వేలా 626లతో పట్టణంలోని కాలనీలలో సీసీ రోడ్డు, సిసి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ ప్రవేశపెట్టిన ఏడు అంశాలకు సంబంధించిన వాటిని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కౌన్సిలర్ గౌస్ లాజం, రంగస్వామి తదితరులు మాట్లాడుతూ పట్టణంలోని 1వ వార్డు నుండి 13వ వార్డు వరకు ఉన్న వాటిలో అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ జనవరి నెలలో జరగనున్న సమావేశంలో అందుకు సంబంధించిన అభివృద్ధి పనులను అజెండాలో పొందుపరుస్తామని, కౌన్సిలర్లు ప్రాధాన్యత పనులను గుర్తించాలని ఆయన సూచించారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడద నివారణకు చర్యలు : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ శ్రీనివాస రావు

శ్రీశైల మహా క్షేత్రాన్ని దర్శించుకునే వచ్చే భక్తులకు, యాత్రకులకు కోతులు, కుక్కల బెడద లేకుండా నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆలయ ఇఒ ఎం శ్రీనివాసరావు తెలిపారు. విచ్చలవిడిగా తిరుగుతున్న కోతులు, వీధికుక్కల సమస్యను పరిష్కరించేందుకు ఇఒ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెటిర్నరీ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.వి. లక్ష్మయ్య, ఆ సంస్థ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. ఈశ్వరరావు, డాక్టర్ జె.వి. రమణ, వైస్ ఛాన్సలర్ శ్రీ వెంకటేశ్వర వెటిర్నరీ విశ్వవిద్యాలయం తిరుపతి యన్. రాంబాబు, నంద్యాల డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సి.హెచ్ పెద్దయ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసరు డాక్టర్ అశోక్‌కుమార్, వెటిర్నరీ అసిస్టెంట్ సర్జన్, ఆత్మకూరు, దేవస్థానం అధికారులు సమావేశానికి హాజరు అయ్యారు. ఇఒ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైల క్షేత్రంలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు అధికం కావడంతో ఇబ్బందికరంగా మారిందన్నారు. వీధికుక్కల వలన పలువురు స్థానికులు కుక్కకాటుకు గురౌతున్నారని తెలిపారు. కోతుల బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. వీధికుక్కలు, కోతుల బెడదతో భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. సమస్య పరిష్కారంలో జంతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుంటామన్నారు. వీధికుక్కలు, కోతుల నియంత్రణ అనేది వాటికి ఎటువంటి హాని తలపెట్టని రీతిలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ అడవులకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుందన్నారు. డబ్బాలపై మూతలు తెరచివుంచడం, ఇళ్ల వెలుపలివైపు పెంపుడు జంతువులకు పెట్టే ఆహారం, పండ్లు బయటకు కనబడేలా పెట్టడంతో కోతుల బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. కోతుల బెడద లేకుండా ఉండేందుకు మోషన్ సెన్సార్ డిటరెంట్స్ టెక్నాలజీని వినియోగించుకోవచ్చన్నారు. వీటిలో మోషన్ సెన్సారు లైట్లు, ఆటోమెటిక్‌గా నీటిని స్ప్రే చేసే స్ప్రింకర్లను లేదా శబ్దాలు వచ్చే స్పీకర్లు ఉంటాయన్నారు. ఇవి కోతులను భయపెట్టి దూరంగా ఉంచుతాయన్నారు. వీటివలన కోతులకు ఎలాంటి హాని జరగదన్నారు. అదేవిధంగా కుక్కలకు స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ లాంటివి నియమనిబంధనలకు లోబడి వేయించాలన్నారు. సమావేశంలో సహాయ కార్యనిర్వహణాధికారులు బి. మల్లికార్జునరెడ్డి, జి.స్వాములు, పర్యవేక్షకులు డి. రాధాకృష్ణ, పి. రాజశేఖర్, ఎం. శ్రీగిరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కంది కొనుగోలు నిర్ణయం హర్షణీయం

- ఆరుతడి పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి
- బొజ్జా దశరథరామిరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

కంది పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ ముందుకు రావడం హర్షణీయమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అన్నారు. నంద్యాల సమితి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కందులు, పెసలు, మినుములు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన ఉత్తరానికి స్పందించి, కేంద్ర ప్రభుత్వం కందుల కొనుగోలుకు ముందుకు రావడం అభినందనీయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్‌సీసీఎఫ్) ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 40 వేల టన్నుల కందుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 4 లక్షల ఎకరాల్లో కంది సాగు జరగగా, దాదాపు 1,60,000 టన్నుల ఉత్పత్తి జరిగే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుత నిర్ణయం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కంది ఉత్పాదనలో సుమారు 25 శాతం మాత్రమే కొనుగోలు జరిగే పరిస్థితి ఉంటుందని అన్నారు. ఇది ఒక ఆరంభమే అయినప్పటికీ, 40వేల టన్నుల కొనుగోలు తర్వాత మార్కెట్లో ధరల స్థిరీకరణ జరగకపోతే మరింత కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆరుతడి పంటలకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు వరి నుండి ఆరుతడి వైపు మళ్లాలంటే, వారు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఖచ్చితంగా లభిస్తుందనే నమ్మకం కల్పించాలని సూచించారు. కేవలం ప్రకటనలతో కాలయాపన చేయకుండా సరైన సమయంలో, అవసరమైనంత పరిమాణంలో అన్ని ఆరుతడి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేలా తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జ దశరథ రామిరెడ్డి

బాల అకాడమీలో.. ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల

పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలోని బాలా అకాడమీ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ వేడుకలలో భాగంగా శాంతక్లాస్, ఏంజెల్స్, తూర్పు దేశపు జ్ఞానులు, మేరి, జోసఫ్ గొర్రెల కాపరుల వేషధారణలో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ క్రిస్మస్ పండుగలోని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. క్రిస్మస్ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ అని ఏసుక్రీస్తు పుట్టిన రోజును ఈ రోజున జరుపుకుంటారన్నారు. ఏసు క్రైస్తవ మత మూలపురుషుడు ఈయన సాధారణంగా ఏసుక్రీస్తుగా కూడా వ్యవహరించబడతారన్నారు. అందరూ ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండటం ద్వేషాన్ని విడనాడటం క్రిస్మస్ పర్వదిన ప్రాముఖ్యమని తెలిపారు .అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తపల్లి : మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులచే క్రీస్తు పుట్టుక నాటకాన్ని వేయించడంతోపాటు పలు పాటలకు కళారూపాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీస్తు జననం మానవాళికి ఆదర్శమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరూ క్రిస్మస్ పండగను జరుపుకుంటున్నారు. అనంతరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు విద్యార్థులతో కలిసి చేసుకున్నారు.

నంద్యాల : బాల అకాడమీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

కొత్తపల్లిలో..

వేడుకలకు ముస్తాబైన చర్చిలు..

రుద్రవరం : క్రిస్టమస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు అయ్యాయి. మండల కేంద్రం రుద్రవరంతోపాటు పెద్ద కంబలూరు, ఎల్లా వత్తుల, చిన్న కంబలూరు, బీరవోలు, శ్రీరంగాపురం, ఆలమూరు, నరసాపురం, ముకుందాపురం, చిత్రేనిపల్లి, ముత్తలూరు, చందలూరు, మందలూరు, ఎర్రగుడిదిన్నె, పేరూరు, ఇతర గ్రామాలలో క్రైస్తవులు చర్చిలకు రంగురంగుల విద్యుత్ దీపాలతోపాటు కలర్ కాగితాలతో ముస్తాబు చేశారు. బుధవారం రాత్రి నుంచి క్రైస్తవులు క్రిస్టమస్ వేడుకలు జరుపుకుంటారు.

వెలుగోడు : పట్టణంలో క్రిస్మస్ పండగ వాతావరణం నెలకొంది. పండగ సందర్భంగా వివిధ చర్చిలు దీపాల అలంకరణతో ముస్తాబయ్యాయి. పట్టణంలోని అన్ని చర్చిలు దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో వ్యాపార వాణిజ్య సముదాయాలలో జనం బారులు తీరారు.

జాతీయ వినియోగదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

జాతీయ వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ బాష పేర్కొన్నారు. స్థానిక సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. హుస్సేన్ బాషా అధ్యక్షతన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్యారంటీ, వారంటీ మధ్య గల వ్యత్యాసాలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అలాగే వినియోగదారులకు కల్పించిన హక్కుల గురించి కులాంకషంగా వివరించారు. వినియోగదారుల హక్కులపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి, ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ కె రాజన్న, ఎస్. పూర్ణేశ్వర్ రెడ్డి, టి. ఇందిరా ప్రియదర్శిని, షాహిదా బేగం, మీనాక్షి, డాక్టర్ వై. కిరణ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కులపై విద్యార్థి విద్యార్థులకు వివరిస్తున్న ప్రిన్సిపల్ హుస్సేన్ బాష

ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. తారక రామ్ నగర్‌లో బుధవారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వార్డ్‌లో ఇప్పటికే గ్రావెల్ రోడ్ నిర్మాణం, 30 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్షణమే విద్యుత్ దీపాలను, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, వైస్ చైర్మన్ హరి కిషన్, రాఘవేంద్ర గౌడ్, శేష్ఫణి గౌడ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

బాల్య వివాహాలతో పలు రకాల అనర్థాలు చోటు చేసుకుంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. లీల వెంకట శేషాద్రి పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల వంద రోజుల బాల్య వివాహ రహిత భారత్‌లో భాగంగా శిశు సంక్షేమ శాఖ, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. 8, 9 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులచేత బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది ఎస్ మద్దయ్య, కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, పారాలిగల్ వాలంటీర్లు శ్రీమతి డి శోభారాణి, కేజియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం జడ్జి లీల వెంకట శేషాద్రి స్థానిక ఉపకారగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైల్లోని ముద్దాయిలతో కాసేపు ముచ్చటించారు. జైల్లో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే ఆన్లైన్ నెంబర్ 15100 ద్వారా ఈ సమస్యలను తెలుపవచ్చన్నారు. జైల్లోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించి దాని ప్రాముఖ్యతను ముద్దాయిలకు వివరించారు. కార్యక్రమంలో జైలు ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ప్యానల్ న్యాయవాది మద్దయ్య పాల్గొన్నారు.

ఎంపి శబరికి సిపిఐ కృతజ్ఞతలు

ప్రజాశక్తి - బేతంచర్ల

మార్కాపురం నుండి బేతంచర్ల మీదుగా గుంతకల్ వెళ్లే నూతన రైలు కోసం కృషి చేసిన ఎంపీ బైరెడ్డి శబరికి సిపిఐ నాయకులు బుధవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బేతంచెర్ల మీదుగా వెళ్లే ప్రతి ఎక్స్ప్రెస్ రైలు బేతంచెర్ల రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వై భార్గవ్, పట్టణ కార్యదర్శి నాగరాజు కోరారు.

27న ప్రజావేదిక : ఎంపిడిఒ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో ఈ నెల 27న ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నూర్జహాన్ బుధవారం తెలిపారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో 01.04.2024 నుండి 31.03.2025 వరకు జరిగిన పనులపై 21.11.2025 నుండి 24.12.2025 వరకు గ్రామాలలో 19వ విడత సామాజిక తనిఖీ జరిగిందన్నారు. ఈ సామాజిక తనిఖీలు గుర్తించిన అంశాలపై ఈ నెల 27న శనివారం సామాజిక తనిఖీపై ప్రజా వేదిక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు హాజరు కావాలన్నారు.

కాలం చెల్లిన తినుబండారాలు సీజ్

ప్రజాశక్తి , నంద్యాల కలెక్టరేట్

కాలం చెల్లిన వస్తువులను, తిను బండరాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. నంద్యాల పట్టణంలోని పలు కిరాణం షాప్‌లను ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో కాలం చెల్లిన బిస్కకెట్‌లు, గోదమపిండి, అప్పడాలు అమ్ముతున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఓ. వెంకట రాముడు, ఖాసీం వలిలు మాట్లాడుతూ రిలయన్స్, డిమార్ట్ వంటి పెద్ద పెద్ద మల్స్ తనవద్ద నున్న వస్తువులు టెండర్‌లు వేయగా వాటిని తెచ్చుకొని ఇక్కడ అమ్మడం జరుగుతుందన్నారు. కాలం చెల్లుతుందనుకునే వస్తువులను పెద్దపెద్ద మల్స్ ముందుగానే టెండర్లు వేస్తాయని వాటిలో పాల్గొన్న షాప్‌లు తక్కువ ధరకు తెచ్చుకొని అమ్ముతున్నారని, అయితే వాటి టైం అయిపోయిన అలానే అమ్మకాలు చేస్తుండటంతో సీజ్ చేశామని, వాటిని జాయింట్ కలెక్టర్ కోర్టులో ఉంచుతారని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి భూ రీ సర్వే

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ఉన్న రైతులు భూ సమస్యలు ఉంటే రీ సర్వేలో పరిష్కారం చేయించుకోవాలని తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. మండలంలోని దుద్యాల గ్రామంలో భూ రీసర్వే డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ ఉమారాణి గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతులు భూ సమస్యలు ఉంటే రీ సర్వేలో పరిష్కరించుకోవాలన్నారు. త్వరలో నిర్వహించబోయే రీ సర్వేకు ప్రతి రైతు సహకరించాలని సూచించారు. సర్వే సమయంలో రైతులు వారి పొలాల వద్ద ఉండి హద్దులు చూపించాలన్నారు. అదేవిధంగా అన్నీ ధృవపత్రాలు ఉంచుకోవాలని సూచించారు. పొలాల సమస్య ఏమైనా ఉంటే ఈ రీ సర్వేద్వారా పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచు చందమాల శోభలత, మండల సర్వేయర్ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు. అనంతరం బిఎల్‌ఓలతో తహశీల్దార్ ఉమారాణి సమావేశమై మాట్లాడారు. 2002-25వరకు ఓటర్ జాబితాను మ్యాపింగ్ చేయాలన్నారు. ఎవరైనా మరిణించిన, గ్రామంలో లేకపోయిన, రెండు ఓటుహక్కులు ఉన్న వారికి ఈ మ్యాపింగ్ ద్వారా గుర్తించి వేరు చేయాలని సూచించాలన్నారు. 18ఏళ్లపైబడిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు హక్కు పొందేందుకు ధరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్

యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రబీలో యూరియాతోపాటు ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఎరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా శ్రీ శివ సంతోష్ రెడ్డి ఏజెన్సీస్, దుర్గా భవాని ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, రసీదులను బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన అనుమతి పత్రాలను, దుకాణంలోని నిలువలను పరిశీలించారు. యూరియా నిల్వలను, రోజువారీ అమ్మకాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ... యూరియా వివరాలను ప్రతీ రోజు వ్యవసాయ శాఖ వారు రూపొందించిన బోర్డులో అప్డేట్ చెయ్యాలన్నారు. జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, యూరియా ఎంఆర్పి కంటే అధికంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన ధృవపత్రాలు సమర్పించకపోతే పలు బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన సుమారు రూ.1,34,002 విలువ గల బయో ఉత్పత్తుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. తనిఖీల్లో నంద్యాల ఎఓ ప్రసాద్ రావు, సాంకేతిక వ్యవసాయ అధికారి నిరంజన్ తదితరులు ఉన్నారు.

విద్యతోనే శాలివాహనుల అభివృద్ధి సాధ్యం

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యతోనే అభివృద్ధి కుమ్మరి, శాలివాహన అభివృద్ధి సాధ్యమని కుమ్మరి, శాలివాహన సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు, రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో బనగానపల్లె నియోజకవర్గ కుమ్మరి శాలివాహన సంఘం 2026 క్యాలెండర్‌ను రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బీవీ సుబ్బయ్య కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగన్న నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం నియోజకవర్గ అధ్యక్షులు సురేష్ బాబులు ఆవిష్కరించారు. సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ కుమ్మరి శాలివాహనలో ఐకమత్యంతో తమకు రావాల్సిన హక్కులు సాధించుకోవాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివే కుమ్మరి శాలివాహన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. మంచి ర్యాంకులు సాధించి ఆర్థిక స్తోమత లేని విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు సోమేష్, కర్నూల్ సిటీ అధ్యక్షులు మధు, శ్రీశైలం అన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరావు, అహోబిలం అన్నదాన సత్రం అధ్యక్షులు నారాయణస్వామి, నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి శివరాం, కోశాధికారి నాగరాజు, నాయకులు బాబాయ్య, నాగభూషణం, మహేష్, వెంకటసుబ్బయ్య, శివరామకృష్ణ, శంకర్, హరి, రాముసుబ్బయ్య, హరి కుమార్, లింగం దిన్నె సుబ్బరాయుడు, నాగేంద్ర, నాగమయ్య, నాగన్న, మధు, కమలపూరు వెంకట్రాముడు, నాగేశ్వరావు నాశిపు, భాస్కర్, నియోజకవర్గంలోని కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎఒ

ప్రజాశక్తి - మహానంది

వరి పంటలో ఉల్లి కోడు తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, లేనిచో దిగుబడులు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని ఎఒ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లె గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోందిలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. ఉల్లికోడు నారుమడి దశ నుండి పిలక దశ వరకు నష్టపరుస్తుందని, దీనివలన అంకురం ఉల్లికాడ వలె పొడుగాటి గొట్టముగా మారి బయటికి వస్తుందన్నారు. తద్వారా కంకి వేయదని చివరకు పురుగు ఆశించిన పిలకలు ఎండిపోతాయన్నారు. ఈ తెగులు గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పుడు సోకుతుందన్నారు. నివారణకు ఒక సెంటు నారుమడిలో 160 గ్రాముల కార్బో ఫ్యూరాన్, 3జి గుళికలు విత్తనం మొలకెత్తిన 10 నుంచి 15 రోజుల లోపల వేయాలన్నారు. అదేవిధంగా నాటిన 10 నుంచి 15 రోజులకు పిలక దశలో ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేక పిప్రోనిల్ గుళికలు 10 కిలోలు వేయాలని సూచించారు. పిప్రోనిల్ అనే మందును ఒక లీటర్ నీటికి 2 మిల్లీలీటర్లు కలుపుకొని పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు చాంద్ బాషా, అక్బర్, నరసింహ, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారులు శ్రీనివాసులు, మంజుల, రైతులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తం

ప్రజాశక్తి - మహానంది

విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నంద్యాల శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ డీవన్ ప్రసాద్ పేర్కొన్నారు. మహానంది మండలం తమ్మడపల్లె, బుక్కాపురం గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలల విద్యార్థినులకు గుడ్ బాడ్ టచ్‌లపై బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థిని, విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు లేదా 112 నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారన్నారు. శక్తి యాప్‌ను ప్రతి ఒక్క విద్యార్థినీ తమ తల్లిదండ్రుల ఫోన్లో డౌన్లోడ్ చేసుకొని అత్యవసర సమయంలో సహాయం పొందాలని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయుల మాట వింటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ మౌనిక పాల్గొన్నారు.

సిపిఐ 101వ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి- నంద్యాల అర్బన్

సిపిఐ 101వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న నిర్వహించే పతాకావిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగ రాముడు, జిల్లా నాయకులు పి మురళీధర్, పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు మాట్లాడారు. సమావేశంలో ఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ సిపిఐ పట్టణ నాయకుడు ధనుంజయ్ పాల్గొన్నారు. **బనగానపల్లె :** ఈనెల 29వ తేదీన బనగానపల్లె పట్టణంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయ్యాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపు ఇచ్చారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రంగనాయుడు మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ నెల 26న కాన్పూర్ లో ఆవిర్భవించిందని తెలిపారు. 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. నాటి నుండి నేటి వరకు దేశ సమైక్యత సమగ్రత కోసం సమరశీల పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, బాలకష్ణ, మండల సమితి సభ్యులు సుబ్రహ్మణ్యం, మద్దిలేటి ,ఎర్రి స్వామి, కుళ్లాయి స్వామి, ఏఐటీయూసీ నాయకులు రవి పాల్గొన్నారు.

బంకుకు నిప్పంటించిన దుండగులు

ప్రజాశక్తి - చాగలమర్రి : పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు సమీపంలోని హెచ్‌పి పెట్రోలు సమీపంలో గుర్తు తెలియని దుండగులు ఆటో మెకానిక్ బంకుకు నిప్పంటించారు. మండలం లోని మద్దూరు గ్రామానికి చెందిన నాగయ్య అనే యువకుడు చాగలమర్రి లో బంకు ఏర్పాటు చేసుకొని ఆటోలకు మరమ్మత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులో లేక ఆకతాయిలో బంకుకు నిప్పు పెట్టారు. బుధవారం నాగయ్య బంకు తెరిచేందుకు రాగా అప్పటికే బంకు పూర్తిగా దగ్ధమై ఉంది. ఈ ప్రమాదంలో బంకులో ఉన్న మరమ్మతులు చేసిన ఆటో ఇంజన్,గేరుబాక్సులు దగ్ధమయ్యాయి. దీంతో సుమారు లక్ష రూపాయల దాకా నష్టం వాటిల్లిందని బాధితుడు లబోదిబో మన్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

సబ్ జైల్‌ను జూనియర్ సివిల్ జడ్జి తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని సబ్ జైలును జూనియర్ సివిల్ జడ్జి టి. భాస్కర్ బుధవారం తనిఖీ చేశారు. కారాగారంలోని ముద్దాయిలతో మాట్లాడుతూ శిక్ష అనుభవిస్తున్న రిమాండ్ ఖైదీలు జైలు జీవితం అనంతరం సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. జైలులోని సౌకర్యాలను, భోజన వసతి, వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా న్యాయవాది లేకపోతే న్యాయ సేవా సంఘం ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఖైదీలకు అందిస్తున్న భోజనంను పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ సెల్వంత్, ప్యానల్ న్యాయవాది షాహినా బేగం, సుబ్బయ్య, జూనియర్ న్యాయవాదులు గణేష్, శ్రీనివాసులు, తాజ్ బాషాతోపాటు కోర్టు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు సమీప గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాన్ని క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. విద్యార్థులు పంటల పెరుగుదల విధానం, సాగునీటి వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో పండుతున్న పంటలను గమనించిన విద్యార్థులు రైతులతో మమేకమై సాగు విధానాలపై ప్రశ్నలు అడిగి వివరాలు సేకరించారు. నీటి సంరక్షణ, ఎరువుల వినియోగం, పంటల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒకేషనల్ ట్రయినర్ జి. హుస్సేన్ వలి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో జ్ఞానం పొందడం ఎంతో అవసరమన్నారు. క్షేత్ర సందర్శన విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తిని పెంచడంతోపాటు రైతుల కష్టాలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించిందని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు.

యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - గోస్పాడు

యుటిఎఫ్ గోస్పాడు మండలం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు పివి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టీవీ ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కౌన్సిల్ సమావేశంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో యుటిఎఫ్ సంఘ బలోపేతానికి కషి చేస్తూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, ఎన్నికల అధికారి అరవింద్ పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలో పారిశుధ్య పనులను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టినట్లు జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటి ఎంపిడిఒ, ఇన్‌చార్జ్ ఈఓ తారకేశ్వరి తెలియజేసారు. చాగలమర్రి పట్టణంలోని చక్రపాణి థియేటర్ సమీపంలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్త,చెదారాలను,మురికి నీటిని రోడ్లపై పోయరాదని అలా చేస్తే జరిమాన విధించటం జరుగుతుందని సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి భరత్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.